ప్రజాశక్తి

ఆదివారం 21 సెప్టెంబర్ 2025 | 8 పేజీలు





ఎన్‌టిఆర్ | కృష్ణా

రేపటి నుండి విజయవాడ ఉత్సవ్

- తుది దశకు ఏర్పాట్లు



విజయవాడ : విజయవాడ ఉత్సవ్ ఏర్పాట్లు ముగింపు దశకు చేరుకున్నాయి. మరి కొన్ని గంటల్లోనే మెగా ఈవెంట్ ప్రారంభం కానుంది. సొసైటీ ఫర్ వైబ్రంట్ విజయవాడ ఆధ్వర్యంలో ఏపీ ప్రభుత్వ సహకారంతో విజయవాడ ఉత్సవ్ ఈవెంట్ నిర్వహిస్తున్నారు. 11 రోజులపాటు నగరంలో గ్రాండ్‌గా సెలబ్రేషన్స్ నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈవెంట్‌కు శ్రేయస్ మీడియా ఏర్పాట్లు చేస్తోంది. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రం, ఘంటసాల సంగీత కళాశాల, గొల్లపూడి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్ ఏర్పాట్లు చేశారు. వీటిల్లో ప్రధానంగా పున్నమి ఘాట్‌లో ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు ప్రసిద్ధ కళాకారులతో సంగీత విభావరి ఏర్పాటు చేశారు. అలాగే తొలిసారిగా విజయవాడలో డాండియా నిర్వహించనున్నారు. ప్రముఖ డీజేల ఆధ్వర్యంలో డాండియా ప్రత్యేక ఆకర్షణగా నిలవ నుంది. ప్రతి

(మిగతా 2లో)

భారీ వర్షం...

స్తంభించిన జనజీవనం




ప్రజాశక్తి - విజయవాడ : వర్షం దంచికొట్టింది. శనివారం సాయంత్రం 5.50 నుంచి భారీ వర్షం కురిసింది. రాత్రి 10 గంటల వరకూ కూడా కురుస్తూనే ఉంది. ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కారణంగా జనజీవనం కొద్దిసేపు స్తంభించింది. దసరా సందర్భంగా విజయవాడలోని దుర్గగుడి పరిసర ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన టెంట్లు, ఇతర ఏర్పాట్లపై తీవ్రమైన ప్రభావం చూపింది. నగరంలోని లోతట్టు ప్రాంతాల్లో ఎక్కడ నీరు అక్కడే నిలిచిపోయింది. కాళేశ్వరరావు మార్కెట్, బస్‌స్టేషన్ సమీప లోలెవల్ రైల్వే బ్రిడ్జీల కింద నీరు నిలిచిపోయింది. రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. డ్రైన్లు, మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లాయి. వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. హాకర్లపై తీవ్ర ప్రభావం చూపింది.

నేడు వైద్య విద్య, ప్రజారోగ్యంపై సిపిఎం రౌండ్‌టేబుల్

విజయవాడ : వైద్య విద్య, ప్రజారోగ్యం ప్రభుత్వ రంగంలోనే కొనసాగాలని కోరుతూ సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11 గంటలకు రౌండ్‌టేబుల్ సమావేశం జరుగుతుంది. విజయవాడ గవర్నరుపేటలోని బాలోత్సవ భవనం (2వ అంతస్థు)లో జరిగే ఈ రౌండ్‌టేబుల్ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, మాజీ మంత్రి వడ్డే శోభనాద్రీశ్వరరావు, సిపిఐ ఎంఎల్ లిబరేషన్ నాయకులు బి.బంగార్రావు, ఎంఎల్ నాయకులు జాస్తి కిషోర్ బాబు, న్యూ డెమొక్రసీ నాయకులు ఎం.రామకృష్ణ, ఎంసిపిఐ యు నాయకులు ఖాదర్ బాషా, ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు పి.వి.సుందరరామరాజు, ఆర్ఎస్‌పి నాయకులు రవికాంత్, ఎస్‌యుసిఐ సి నాయకులు సుధీర్, ప్రముఖ వైద్యులు డాక్టర్ ఆల వెంకటేశ్వర్లు, ప్రజారోగ్య వేదిక నాయకులు డాక్టర్ ఎం.వి.రమణయ్య, మాజీ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు, జన చైతన్య వేదిక నాయకులు వి.లక్ష్మణరెడ్డి, పలు ప్రజాసంఘాల నాయకులు, డాక్టర్లు, మేధావులు పాల్గొంటారు.

నేడు షార్ట్ ఫిల్మ్ పోటీలు

ప్రజాశక్తి - విజయవాడ : మహాకవి గురజాడ 163వ జయంతి సందర్భంగా తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ ఆధ్వర్యాన 'చిన్న సినిమా - పెద్ద సందేశం' నినాదంతో ఆదివారం ఉదయం 10 నుండి రాత్రి 8 గంటల వరకు షార్ట్ ఫిల్మ్, ప్రైవేటు పాటల వీడియోలు, రీల్స్ పోటీలు నిర్వహించనున్నారు. విజయవాడ గవర్నరుపేటలోని ఎంబి విజ్ఞాన కేంద్రం (చిక్కపల్లి పిచ్చయ్య ఆడిటోరియం)లో జరిగే ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ప్రముఖ సినీ దర్శకులు రామ్ భీమన, తెలుగు షార్ట్ ఫిల్మ్ డైరెక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు బి.వీర శంకర్, మాజీ ప్రధాన కార్యదర్శి వి.ఎన్.ఆదిత్య పాల్గొంటారు. అతిథులుగా ప్రజా వైద్యశాలకు చెందిన ప్రముఖ వ్యాస్కులర్ సర్జన్ డాక్టర్ మాకినేని కిరణ్, అమరావతి బాలోత్సవం ప్రధాన కార్యదర్శి రామిశెట్టి కొండలరావు, తెలుగు షార్ట్ ఫిల్మ్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షులు యడ్ల పార్థసారథి, శివతాలే లిల్లీయాలో గౌరవాధ్యక్షులు దూపగుంట్ల రామారావు పాల్గొంటారు.



మాట్లాడుతున్న కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ఉత్సవాల విధుల్లో నిర్లక్ష్యం వద్దు

కలెక్టర్ డాక్టర్ లక్ష్మీశ

ప్రజాశక్తి - విజయవాడ : దసరా మహోత్సవాల విధుల నిర్వహణలో ఎటువంటి అలక్ష్యం వహించొద్దని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అధికారులకు సూచించారు. నగరంలోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో దసరా మహోత్సవాలోల విధుల నిర్వహణపై ఆయన శనివారం జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి సెక్టార్లోనూ వివిధ శాఖల సిబ్బంది మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహిస్తారని చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రతి అధికారికి ఆ సెక్టార్ గురించి స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు. ఆయా సెక్టార్లలో ఎలాంటి ఇబ్బంది వచ్చినా తక్షణమే స్పందించి కమాండ్ కంట్రోల్ కేంద్రానికి సమాచారమివ్వాలని సూచించారు. యుద్ధప్రాతిపదికన సమస్య పరిష్కారానికి చొరవచూపాలన్నారు. ముందు జాగ్రత్తగా అత్యవసర ప్రణాళికను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. వృద్ధులు, మహిళలు, గర్భిణులు, బాలింతలు, చిన్నారులు, వికలాంగులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా దుర్గమ్మ దర్శనం కలిగించేలా సహాయసహకారాలు అందించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియ, విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర హెచ్‌ఎం, డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, ఆర్‌డీవోలు కావూరి చైతన్య, కె.బాలకష్ణ, కె.మాధురి పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై జైలుకూ సిద్ధం

- మాజీ మంత్రి, వైసిపి నేత పేర్ని నాని



ప్రజాశక్తి - మచిలీపట్నం అర్బన్ : ప్రజల సమస్యల పరిష్కారానికి వారి పక్షాన జైలుకు వెళ్లడానికి కూడా వైసిపి నేతలు సిద్ధంగా ఉన్నారని మాజీ మంత్రి, వైసిపి నాయకులు పేర్ని వెంకట్రామయ్య (నాని) అన్నారు. చలో మెడికల్ కళాశాల కార్యక్రమంపై పోలీసుల వైఖరిని ఆయన తప్పుబట్టారు. మచిలీపట్నంలోని తన నివాసంలో పేర్ని నాని శనివారం మీడియాతో మాట్లాడుతూ జిల్లా ఎస్పీ చర్యలను తాము స్వాగతిస్తున్నామన్నారు. అయితే రూల్ మైండ్‌తో విధులు నిర్వహిస్తున్న ఎస్‌పి అందరి విషయంలోనూ ఒకేలా చట్టం అమలు అయ్యేలా చూడాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర చరిత్రలో ఎక్కడా లేనివిధంగా 400 మందిపై కేసు నమోదు చేశారని చెప్పారు. ఆ కేసులో 10 ఏళ్ల జైలు శిక్షకు సంబంధించిన సెక్షన్ కూడా పెట్టి బెయిల్ రాకుండా పోలీసులు ప్రయత్నిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జైలుకు పంపితే గర్వంగా వెళతామని, తామేమీ హత్యలు చేసి వెళ్లడంలేదని

(మిగతా 2లో)

కృష్ణాజిల్లా జెసిగా నవీన్



ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : కృష్ణా జిల్లా జాయింట్ కలెక్టర్‌గా ఎం.నవీన్‌ను నియమిస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. ప్రస్తుతం నవీన్ ఎపి సిఆర్‌డిఎలో అడిషనల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు జిల్లా జాయింట్ కలెక్టర్‌గా విధులు నిర్వహించిన గీతాంజలి శర్మ ఎపి ఫైబర్ నెట్ ఎమ్‌డిగా బదిలీ అయిన విషయం తెలిసిందే.

రేపటి నుండి విజయవాడ ఉత్సవ్

(మొదటి పేజీ తరువాయి)

రోజు రాత్రి 8.30 నుంచి 10 గంటల వరకు డాండియా నిర్వహిస్తారు. ఈనెల 22న పున్నమి ఘాట్‌లో విజయవాడ ఉత్సవ్ ప్రారంభమవుతుంది. తొలి రోజున నవదుర్గ అవతార్ నృత్యం, సరిగమ విజేత వాగ్దేవి ప్రదర్శన, మూన్ లైట్ సింఫని, 23న ప్రముఖ కళాకారిణి కావ్య కంచర్ల క్లాసికల్ ప్రొగ్రాం, ప్రముఖ వయోలిన్ కళాకారుడు అభిజిత్ నాయర్ ప్రదర్శన, 24న శ్రీలేఖ బృందం నత్యప్రదర్శన, దీప్తి బందం మహాభారతం నృత్య రూపకం, ప్రముఖ నేపథ్య గాయని గీతామాధురి సంగీత విభావరి, 25న దుర్గా రూపాలపై దీప్తి బృందం ప్రదర్శన, ప్రముఖ వయోలిన్ కళాకారిణి కామాక్షి ప్రదర్శన, 26న కూచిపూడి నృత్య ప్రదర్శన, అభిలీప్సా పండా ఆధ్యాత్మిక ప్రదర్శన, 27న సరేగమా కిడ్స్ ఈవెంట్, భక్తి కాన్సర్ట్, 28న కర్ణాటక కళాకారులతో కాంతార నృత్య ప్రదర్శన, ఈషా గ్రూప్ సందీప్ నారాయణ్ లైవ్ ఈవెంట్, 29న ప్రముఖ కూచిపూడి కళాకారిణి కావ్య నృత్య ప్రదర్శన, భక్తి కాన్సర్ట్, 30న ఇషా లైఫ్ కలారీ ఈవెంట్, చామెలియన్స్ స్వాప్ ఆఫ్ బీట్, అక్టోబర్ 1న ప్రముఖ నృత్య కళాకారిణి అనన్య నత్య ప్రదర్శన, ప్రముఖ నేపథ్య గాయకుడు కారుణ్య సంగీత విభావరి, 2న కర్ణాటక, తెలుగు కళాకారుల జుగల్ బందీ ఉంటాయి.

దస్తావేజులు పోయినవి

ఎన్టీఆర్ జిల్లా మైలవరం వాస్తవ్యులు చలవాది మల్లికార్జునరావు. s/o జమలయ్య (లేటు) నా తాలూకు మైలవరం గ్రామంలోని సి.ఎం.ఆర్. కన్వెన్షన్ హాల్ యొక్క దస్తావేజు (మైలవరం సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన నెంబర్ నెం.1132/2001రు గల దస్తావేజు) మరియు మా తాలూకు ట్రస్ట్ డీడ్ (పటమట సబ్ రిజిస్టర్ వారి కార్యాలయంలో రిజిస్టర్ కాబడిన నెం. 35/ బుక్4/2001)ల, ఒరిజినల్ దస్తావేజులను జిరాక్స్ నిమిత్తం ఈనెల 18వ తేదీ సీ.ఎం.ఆర్. కన్వెన్షన్ హాల్ నుండి మైలవరం లోని, సెంటర్ కు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా మార్గమధ్యంలో ఎక్కడో జారిపోయాయి. ఎంత వెతికినా దొరకలేదు. ఎవరికైనా దొరికిన యెడల ఈ నెంబర్‌ను 9948999135 సంప్రదించగలరు.

కావలి సివిల్‌జడ్జి (సీనియర్ డివిజన్)
O.S. No. 18/2024

Between :
S.Narasamma & others... Plaintiffs
Vs
K.Subhashini and others... Defendants

To,
D6 : Sathupati Prameela Kumari,
W/o Late chandra Sekhar
D7 : Sathupati Leela Sasank,
S/o Late Chandra sekhar.
D8 : Sathupati Srinidhi
D/o Late Chandra Sekhar
D9 : Sathupati Jaswanth Siddarth
S/o Late Chandra Sekhar
All are residing at Plot No. 304, Swetha Residency, Jeggareddy Street, Bodapadu, Nunna - 521212, NTR District

అనువారికి వాదులు మీపై దావా దాఖలు చేసి వున్నందున నీకు నోటీసు నిమిత్తం వాయిదా తేది 16-10-2025కి వేయబడి వున్నది. ఆ దినము పగలు 10-30 గం.లకు మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవచ్చును. లేనియెడల మీ పరోక్షమందు ఎక్స్‌పార్టీగా తీర్మానించబడును.

ఇట్లు
యన్.యస్.కిరణ్‌కుమార్,
వాదుల తరఫు న్యాయవాది, కావలి.
సెల్ : 9848518945

లింకు దస్తావేజులు పోయినవి

వత్సవాయి మండలం, కన్నెవీడు గ్రామ కాపురస్తులు గగులోతు భీమా, తండ్రి : చిన్నాకు చెందిన 3 డాక్యుమెంట్స్ పోయినవి. 1) కర్నాటి వెంకటేశ్వరరావు తండ్రి: సత్యనారాయణ ఇందుగుపల్లి 0.69 సెంట్లు భూమికి చెందిన డాక్యుమెంట్ నెం.4389/2010 లింకు దస్తావేజులు ఆర్.ఎస్.నెం. 35/5, 36/3, 36/4, 36/5 (2) చావ కస్తూరి భర్త : రామలింగయ్య, కన్నెవీడు 0.69 సెంట్లు భూమికి చెందిన డాక్యుమెంట్ నెం. 3730/ 2005, లింకు దస్తావేజులు ఆర్.ఎస్. నెం. 35/5, 36/3, 36/4, 36/5 (3) కర్నాటి వెంకటేశ్వర రావు, తండ్రి : సత్యనారాయణ, ఇందుగు పల్లి 1.23 సెంట్లు భూమికి చెందిన డాక్యుమెంట్ నెం. 4388/ 2010 లింక్ దస్తావేజులు ఆర్.ఎస్. నెం.35/4, 35/11 ఈ మూడు డాక్యుమెంట్లు, వాటి లింకు డాక్యుమెంట్లు ఎరువుల కొనుగోలు నిమిత్తం కన్నెవీడు నుండి వత్సవాయి గ్రామంకు ఆటోలో వెళుండగా మార్గమధ్యంలో లింకు డాక్యుమెంట్లు పోయినవి. ఎవరికైనా దొరికన యెడల ఈ క్రింది అడ్రస్‌కు ఇవ్వగలరు.

గుగులోతు భీమా, తండ్రి :చిన్నా, కన్నెవీడు గ్రామం, వత్సవాయి మండలం, ఎన్‌టిఆర్ జిల్లా. సెల్ :9963392885

CHANGE OF NAME

I, **MUDILI LALITHA KUMARI,** (Old Name), W/o. Mudili Rambabu, R/o. D.No. 13/32, Neela Mahal Road, Patimeeda, Gudivada, Krishna Dist., A.P. I, declare that I, have changed my name as **MUDILI LALITHA PARAMESWARI** (New Name). Here after my name is known and called as **MUDILI LALITHA PARAMESWARI.**

ప్రజా సమస్యలపై జైలుకూ సిద్ధం

(మొదటి పేజీ తరువాయి)

అన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజల పక్షాన నిలబడి పోరాడతామని చెప్పారు. ఈ విషయంలో వెనకడుగు వేసే ప్రసక్తేలేదన్నారు. ప్రతిపక్షాలు నోరెత్తకుండా చేయడం కూటమి ప్రభుత్వానికి అలవాటుగా మారిందన్నారు. మచిలీపట్నంలో జనసేన, టిడిపికి చెందిన కొందరు చట్టాన్ని అతిక్రమిస్తున్నారని, వారిపై కూడా ఎస్‌సి ఇలాంటి చర్యలే తీసుకుంటారా అని ప్రశ్నించారు.

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని **బట్టగాని దివ్య** W/o. **బట్టగాని రవీంద్ర బాబు, వయస్సు:** 34సం||లు, **వృత్తి:** గృహిణి, **నివాసం:** పుట్రేల గ్రామం, విస్సన్నపేట మండలం, యన్.టి.ఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : యన్.టి.ఆర్. జిల్లా, విస్సన్నపేట సబ్ రిజిస్ట్రారు వారి యిలాకా, విస్సన్నపేట మండలం, పుట్రేల గ్రామపంచాయితీ, పుట్రేల గ్రామ లెక్కల దాఖలా, పుట్రేల గ్రామములో పై తెలిపిన విధముగా నాకు సంక్రమించిన రీ.సర్వే నెం.175/4 రు దాఖలా నా తాలూకూ నీకు దఖలు పరిచి స్వాదీన పరిచిన య.0.04 1/2 శెంట్లు అనగా 217.8 చ||లు లేక 182 .08 చ||మీ||గల, **డాక్యుమెంట్ నెం: 2506/2025** ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** ఆర్ అండ్ బి రోడ్డు, **దక్షిణము :** బట్టగాని చంటి గారి స్థలము, **పడమర:** బట్టగాని బాబ్జిగారి ఇల్లు మరియు అందలి యిల్లు. **ఉత్తరము :** బట్టగాని రవికుమార్ గారి స్థలము.

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

ప్రకటన

ఇందుమూలముగా నాక్లయింటు అయిన శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్, **కల్లూరు బ్రాంచ్** వారు ఇచ్చిన బొగట్టా ప్రకారం యావన్మందికి తెలుపునది. ఈ క్రింది షెడ్యూలు చూపిన స్థిరాస్తిని రిజిస్ట్రార్ తనఖా చేయించుకొని **పల్లపు మహేశ్వరి** W/o.**పల్లపు మురళీ కృష్ణ, వయస్సు:** 31సం||లు, **వృత్తి:** గృహిణి, **నివాసం:** ఇ.నెం. 15-151, అశోక్‌నగర్, లక్ష్మీపావన హోటల్, తిరువూరు మండలం, యన్.టి.ఆర్ జిల్లా గారికి ఋణం ఇచ్చుటకు నిర్ణయించుకున్నారు. కావున సదరు వ్యవహారమునకు సంబంధించి సదరు షెడ్యూల్ స్థిరాస్తిపై ఎవరికైననూ ఎటువంటి జప్తులు చార్జీలు, క్లైయిములు, తనఖాలు అగ్రిమెంట్‌లు, కోర్టు వివాదములు తదితర అభ్యంతరములు ఉన్నయెడల నేటి నుండి **3** రోజులలో ఈ క్రింద చూపిన చిరునామాకు వ్రాతపూర్వకముగా తెలియజేయగలరు. తదుపరి వచ్చు అభ్యంతరములకు నా క్లయింటు బాధ్యులు కారు.

షెడ్యూలు ఆస్తి : యన్.టి.ఆర్. జిల్లా, తిరువూరు సబ్‌డి, తిరువూరు మండలం, తిరువూరు నగర పంచాయితీ యిలాకా రాజుపేట రెవిన్యూ గ్రామములోని మాకువున్నటువంటిన్ని ఆర్.యస్.నెం. 150/10 దాఖలా మాకు హక్కు కలిగిన 122.2 చ||గ||లో ఈ రోజున మీకు విక్రయించిన 117చ||గ||లకు సరియైన 97.812 చ||మీ|| ల, **డాక్యుమెంట్ నెం: 2815/2025** ఖాళీ నివేశన స్థలమునకు హద్దులు : **తూర్పు:** పల్లం కిషోర్ రాజేంద్ర ప్రసాద్ గారి గోడ (31అడుగులు), **దక్షిణము :** చింతలపూడి పుల్లయ్య గారి ఖాళీ స్థలము (37 అడుగులు), **పడమర:** నగర పంచాయితీ సిసి రోడ్డు, (32.4 చ||అడుగులు), **ఉత్తరము :** పల్లం కిషోర్ రాజేంద్ర ప్రసాద్ గారి గోడ (29.5అడుగులు).

పలివెల గణేష్ బాబు
అడ్వకేట్, కొత్తగూడెం.సెల్ : 9849246278

IN THE COURT OF THE HON'BLE DISTRICT JUDGE, ANANTHAPURAMU
M.V.O.P.No:67/2025

Between:
P.Sreeramulu ...**Petitioner**
V/s
S.Karunakaran and Others ...**Respondents**

Notice to Respondent No:2

To,
M.Venkata Ramana Reddy S/o Subbarayudu Reddy, Plot No:178/179, Jawahar Auto Nagar, Vijayawada City, Krishna District.

పై నెంబరు దావాలోని 2వ ప్రతివాది అయిన మీ హాజరు నిమిత్తము పై కోర్టువారు 13-10-2025వ తేదికి వాయిదా వేసినారు. కావున పై తెలిపిన కోర్టులో 13-10-2025వ తేదిన ఉదయం 10:30 గం||లకు మీరు స్వయంగా కానీ లేక మీ తరుపు ప్లీడరు ద్వారా కానీ హాజరై ఏమైనా అక్షేపణలు ఉన్న యెడల తెలుపుకొనవలెను. అట్లు హాజరు కానిచో పై కేసు మీ పరోక్షమున తీర్మానించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వుల మేరకు)

A.NAGARJUNA REDDY,
Advocate for the Petitioner,
Ananthapuramu, Cell No: 9440874191

మహారాజశ్రీ విజయవాడ 7వ అదనపు సీనియర్ సివిల్‌జడ్జి గారి కోర్టులో
F.D.P. No. 763/2016 in O.S. No. 208/2011

బిట్వీన్
దిమ్మిటి శివరామప్రసాదు .... పిటీషనరు
మరియు
దిమ్మిటి సత్యనారాయణ (డైడ్) వగైరా.... రెస్పాండెంట్స్

టు :
R19 : జొన్నలగడ్డ సీత, భర్త : రాంబాబు, డోర్ నెం. 5/76, మొవ్వ గ్రామం, మొవ్వ మండలం, కృష్ణాజిల్లా.
R20 : జొన్నలగడ్డ ధనలక్ష్మి, భర్త : శ్రీనివాసరావు, డోర్ నెం. 6/23, నిడుమోలు గ్రామం, మొవ్వ మండలం, కృష్ణాజిల్లా.

పై నెంరు ఫైనల్ డిక్రీ పిటీషన్‌లో 19, 20 రెస్పాండెంట్సు అయిన మీకు యీ ప్రకటన ద్వారా శ్రీ కోర్టువారి ఎదుట హాజరగుటకు గానూ ది. 6-10-2025వ తేదీకి శ్రీ కోర్టువారి వాయిదా వేసినారు కనుక మీరు ఇరువురు పై తేదీన ఉదయం 10-30గం.లకు స్వయంగా గానీ, లాయరు ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు తెలుపుకోగలరు. లేనిచో మీ పరోక్షమున తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది : 6-10-2025
విజయవాడ.
ది.19-9-2025

ముత్యాల వెంకట రామారావు,
పిటీషనరు తరఫు న్యాయవాది.

<u>పత్రికా ప్రకటన</u>

మహారాజశ్రీ శ్రీయుత ఫ్యామిలీ కోర్టు జడ్జి , ఒంగోలు వారి కోర్టులో
MC No. 7/2025

Between
అలాసపురి @ రామిశెట్టి శ్వేతకీర్తి, ... పిటిషనర్
వర్సెస్
అలాసపురి హేమంత్ కుమార్ .... రెస్పాండెంట్

To
అలాసపురి హేమంత్ కుమార్, తండ్రి కృష్ణ కిషోర్, డోర్ నంబర్ 8 -124/3, చీఫ్ టెక్నాలజీ ఆఫీసర్, అయ్యప్ప నగర్, జగ్గయ్య పేట టౌన్- 521175, ఎన్టీఆర్ జిల్లా.

పై నెంబర్ కేసు నందు కోర్టు వారు ప్రతివాది అయిన మీకు ఎన్నిపర్యాయములు నోటీసులు పంపిననూ మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కనుక కోర్టు వారు మీ హాజరు నిమిత్తం కేసును 29-09-2025వ తేదీకి వాయిదా వేసి ఉన్నారు. ఆరోజున మీరు స్వయంగా గాని మీ లాయర్ గారి ద్వారా గాని ఉదయం 10.30 గంటలకు ఒంగోలు ఫ్యామిలీ కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు ఉన్న యెడల తెలియజేసుకొనవలెను. లేనిచో మీ పరోక్షంలో పైకేసుని తీర్మానించబడునని తెలియజేయుచున్నాము.

// గౌరవనీయ కోర్టువారి ఉత్తర్వుల మేరకు //

ఇట్లు
చింతపల్లి ప్రతాప్ కుమార్,
న్యాయవాది, ఒంగోలు

IN THE COURT OF THE HON□BLE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) VIJAYAWADA
E.P. 230/2022 in O.S. 477/2017

Between :
Katakam Venkateswara Rao ... DHR
and
Enakala Rajendra, Proprietor M/s Annapurna Traders ... JDR

పై నెంబరు ఇ.పి. నందు DHRనకు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సదరు శ్రీ కోర్టువారి ఆదేశాను ప్రకారం JDRకు సంబంధించిన దిగువ షెడ్యూలు దాఖలా చరాస్థిని ది. 08-10-2025వ తేదీన ఉదయం 10-30 గం.ల లగాయతు పైన తెలిపిన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం అడ్వకేటు కమీషనరుగా నియమించబడిన వారి సమక్షంలో Stocks Address : D.No. 33-10-18, By the side of Lalitha Residency, Sreenivasa Rao Veedhi, Seetharampuram, Vijayawada దగ్గర వేలం వేయుటకుగాను శ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసినారు.

షెడ్యూలు చరాస్థి :

SI No.	Items	Quantity	Value (Rs)
1)	Car Spare Parts (Old) of all types packed in Super Cover Bags with Stitched Small and Big size	150	1,45,000-00
2)	Old Iron Racks 4 Self□s	5	1,000-00
3)	Old Iron Racks 8 Self□s	3	1,000-00
4)	Old Plywood Sheets with different Sizes	30	300-00
5)	Ambassador Old Car seat Covers Packed by Big	25	10,000-00
6)	Car Silencers Old	2	2,000-00
7)	Office Files white super bag with Starching	2	000-00
			1,59,300-00

వాయిదాతేది : 08-10-2025
తదుపరి వాయిదా : 15-10-2025
అమీనా విలువ : రూ.1,59,300-00

M. Raj Kumar VNM
Advocate,
Flat No.3, Plot No.4,
Maddipati Rayal, LIC Colony,
Vijayawada- 520008

IN THE COURT OF THE HON□BLE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) VIJAYAWADA
E.P. 229/2022 in O.S. 476/2017

Between :
Katakam Venkata Subba Rao ... DHR
and
Enakala Rajendra, Proprietor M/s Annapurna Traders ... JDR

పై నెంబరు ఇ.పి. నందు DHRనకు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సదరు శ్రీ కోర్టువారి ఆదేశాను ప్రకారం JDRకు సంబంధించిన దిగువ షెడ్యూలు దాఖలా చరాస్థిని ది. 08-10-2025వ తేదీన ఉదయం 10-30 గం.ల లగాయతు పైన తెలిపిన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం అడ్వకేటు కమీషనరుగా నియమించబడిన వారి సమక్షంలో Stocks Address : D.No. 33-10-18, By the side of Lalitha Residency, Sreenivasa Rao Veedhi, Seetharampuram, Vijayawada దగ్గర వేలం వేయుటకుగాను శ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసినారు.

షెడ్యూలు చరాస్థి :

SI No.	Items	Quantity	Value (Rs)
1)	Car Spare Parts (Old) of all types packed in Super Cover Bags with Stitched Small and Big size	120	96,000-00
2)	Old Iron Racks 4 Self□s	2	2,000-00
3)	Old Iron Racks 7 Self□s	2	2,000-00
4)	Old Plywood Sheets with different Sizes	30	200-00
5)	Ambassador Old Car seat Covers Packed by in bag	10	1,000-00
6)	Samsung Computer, Desktop, Printer, Monitor Old and not working	8	2,000-00
7)	Old Iron Chairs with Cushion	6	800-00
8)	Old S type Chair	1	100-00
9)	Old Revolving Chair	1	500-00
10)	Wooden Office Table with glass	1	1,000-00
11)	A.C. Machine (LG Company, 3 star, not working)	1	2,000-00
12)	Damage mindor Pieces	15	000-00
13)	Seat Covers of Small Cars Packed Zip Bags	150	15,000-00
14)	Small Car Floor Mats	20	500-00
15)	Old Small Car speaker frames	25	1,000-00
16)	Office Room files small Bag	1	000-00
			1,24,100-00

వాయిదాతేది : 08-10-2025
అమీనా విలువ : రూ.1,24,100-00
తదుపరి వాయిదా : 15-10-2025

M. Raj Kumar VNM
Advocate,
Flat No.3, Plot No.4,
Maddipati Rayal, LIC Colony,
Vijayawada- 520008

IN THE COURT OF THE HON□BLE III ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) VIJAYAWADA
E.P. 231/2022 in O.S. 478/2017

Between :
Katakam Venkata Suresh Babu ... DHR
and
Enakala Rajendra, Proprietor M/s Annapurna Traders .... JDR

పై నెంబరు ఇ.పి. నందు DHRనకు రావలసిన డిక్రీ బాకీ వసూలు నిమిత్తం సదరు శ్రీ కోర్టువారి ఆదేశాను ప్రకారం JDRకు సంబంధించిన దిగువ షెడ్యూలు దాఖలా చరాస్థిని ది. 08-10-2025వ తేదీన ఉదయం 10-30 గం.ల లగాయతు పైన తెలిపిన శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం అడ్వకేటు కమీషనరుగా నియమించబడిన వారి సమక్షంలో Stocks Address : D.No. 33-10-18, By the side of Lalitha Residency, Sreenivasa Rao Veedhi, Seetharampuram, Vijayawada దగ్గర వేలం వేయుటకుగాను శ్రీ కోర్టువారు ఉత్తర్వులు జారీ చేసినారు.

షెడ్యూలు చరాస్థి :

SI No.	Items	Quantity	Value (Rs)
1)	Old Generator gaves Company	1	2,000-00
2)	Old Iron Stools with Cussion	4	200-00
3)	Old S Type Chair with Stand	1	200-00
4)	Old Care Silencers	1	1,000-00
5)	TCL Company Old repair Small TV	1	500-00
6)	Car Spare parts (Old) of all types Packed in super covers bags with sealed small and big size	188	1,56,400-00
7)	Old plywood sheets with different Sizes (5x5=1, 4x3=2, 21/2x6=1, 3x3=1)	5	1,000-00
8)	Old Wooden Cash Counter 5x2 1/2	1	1,000-00
9)	Tub light frames	3	100-00
10)	Celing fans (Snuff Colour)	2	400-00
11)	Aluminium Frame (9x3 1/2)	1	500-00
12)	Different Size Mirrors (4x21/2=1, 6x2=1, 4x3=1, 2x1=4, 2x1/2=1)	8	500-00
13)	Broken Plywood sheets withdifferent sizes	50	300-00
14)	Car floor mat rolls old	2	1000-00
15)	Iron racks	3	2,000-00
			1,67,100-00

వాయిదాతేది : 08-10-2025
అమీనా విలువ : రూ.1,67,100-00
తదుపరి వాయిదా : 15-10-2025

M. Raj Kumar VNM
Advocate,
Flat No.3, Plot No.4,
Maddipati Rayal, LIC Colony,
Vijayawada- 520008

కొనసాగుతున్న విఆర్ఎల దీక్షలు


ఉయ్యూరులో ఆర్డిఒకు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ప్రజాశక్తి - కలక్టరేట్ (కృష్ణా) : గ్రామ రెవిన్యూ సహాయకుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఏపి గ్రామ రెవిన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో బందరు డివిజన్లోని విఆర్ఎలు శనివారం కలెక్టరేట్ ధర్నా చౌక్లో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు సంఘ నాయకులు మాట్లాడుతూ గ్రామ రెవిన్యూ సహాయకులు (విఆర్ఎలు) ప్రస్తుతం గౌరవ వేతనం కేవలం రూ 11 వేలు మాత్రమే ఇస్తున్నారని ప్రస్తుతం నిత్యావసర సరుకుల ధరలు పెరిగినా గత ఆరు ఏళ్ళుగా ఎటువంటి జీతభత్యం పెరగకపోవడంతో తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటు న్నామన్నారు. సంఘం జిల్లా నాయకులు బొడ్డు వెంకట రత్నం, డివిజన్ అధ్యక్షులు కె. మహేష్, సెక్రటరీ జి. గంగాధరరావు, ట్రెజరర్ ఎ. ప్రసన్న కె. వెంకటేశ్వరరావు, భిక్షం, గోపి, పి. వీరవేంకటేశ్వరరావు, కె. అనురాధా, ఎం. శ్రీను, ఎం. నాగేశ్వరావు, ముసలయ్య, ప్రియదర్శిని పాల్గొన్నారు. అనంతరం ఆర్డీఓ కె స్వాతికి వినతిపత్రం అందజేశారు.**ప్రజాశక్తి ఉయ్యూరు :** గ్రామ సేవకుల సమస్యలు వెంటనే పరిష్కరించే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేకుంటే ఉద్యమాన్ని ఉధతం చేస్తామని ఆంధ్రప్రదేశ్ గ్రామ సేవకుల సంఘం కష్ణా జిల్లా ఉపాధ్యక్షులు వెన్న వెంకటేశ్వరావు హెచ్చరించారు. ఉయ్యూరు ఆర్డీవో కార్యాలయం ఎదుట శనివారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఉయ్యూరు రెవిన్యూ డివిజన్ పరిధిలోని గ్రామ సేవకులు ఆర్డిఓ హేలా షారోన్ కు వినతి పత్రం అందజేశారు. గ్రామ సేవకుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని గ్రామ సేవకుల సంఘం మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నాలుగో తరగతి ఉద్యోగుల సంఘం నాయకులు నిమ్మకూరు సుబ్బారావు కోరారు. వైసిపి నాయకులు, తోట్లవల్లూరు జడ్పిటిసి జొన్నల వెంకటేశ్వర రెడ్డి మద్దతునిచ్చారు.

వక్కలగడ్డలో శాస్త్రవేత్తల బృందం పర్యటన

ప్రజాశక్తి-చల్లపల్లి. : ఘంటసాల కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో మండల పరిధిలోని వక్కలగడ్డలో శాస్త్రవేత్తల బృందం వరిలో క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. పరిశీల నలో భాగంగా వరిలో లింగాకర్షణ బుట్టలు పెట్టుకొని కాండము తొలుచు పురుగు ఉనికిని ఉధతిని తెలుసుకోవచ్చని, జీవ నియంత్రణలో భాగంగా ట్రైకో గ్రామ పరాన జీవుల తక్కువ ఖర్చుతో నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చు అని విస్తరణ సంచాలకం డా. శివ నారాయణ, గుంటూరులం సహ పరిశోధన సంచాలకులు డా. దుర్గాప్రసాద్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె వి కె సమన్వయకర్త డా. కె. సుధారాణి శాస్త్రవేత్తల బందం పాల్గొన్నారు.

వంట మహిళ కాశిమ్మకు న్యాయం చేయాలి



ప్రజాశక్తి-గన్నవరం : ఈనెల 13వ తారీఖున గన్న వరం మండలం గొల్లనపల్లి హైస్కూల్ ఆవరణలోని హాస్టల్లో జరిగిన దాడిలో గాయపడిన వంట న్యాయం చేయాలని ఏపీ రజక వత్తుదారుల సంఘం రాష్ట్ర కార్యదర్శి చిక్కవరపు వెంకట రెడ్డియ్య డిమాండ్ చేశారు. శనివారం గొల్లనపల్లి వెళ్లి బాధితురాలు కాసిమ్మను పరామర్శిం చారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హాస్టల్లో వార్డెన్ నిర్లక్ష్యం వలనే పిల్లలు గాడి తప్పారని చెప్పారు. ఈ క్రమంలోనే వంట మహిళపై దాడి జరిగిందని పేర్కొన్నారు. నిజం చెప్పాలంటే ఆమెపై దాడి జరగడం వెనుక వార్డెన్ పాత్ర ఉందని అనుమానం వ్యక్తం చేశారు. వార్డెన్ హాస్టల్లో సక్ర మంగా విధులు నిర్వహించడని గొల్లనపల్లిలో ఎవరిని అడిగినా చెబుతు న్నారని తెలిపారు. అలాంటి వ్యక్తిపై ఉన్నత అధికారులు చర్యలు ఎందుకు తీసుకో లేదో చెప్పా లన్నారు. ఉన్నతాధికారులు వాస్తవాలను పరిగణం లోకి తీసుకొని బాధితురాలికి న్యాయం చేయాలని ఆయన కోరారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

- స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రలో కలెక్టర్ డికె బాలాజీ

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వాడకం కచ్చితంగా తగ్గించి పర్యావరణాన్ని పరిరక్షించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ప్రజలకు పిలుపునిచ్చారు. స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ నగరంలోని కలెక్టరేట్ ప్రాంగణం నుండి జిల్లా కలెక్టర్ స్వయంగా సైకిల్ తొక్కుతూ ప్రారంభించారు. ఈ సైకిల్ ర్యాలీ రహదారులు భవనాలు అతిథి గహం, పరాసుపేట, చిలకలపూడి మీదుగా మంగినపూడి బీచ్ చేరుకున్నది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ జిల్లా ప్రజలందరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, తడి చెత్త పొడి చెత్త వేరు చేసి మునిసిపాలిటీ, గ్రామపంచాయతీ సిబ్బందికి అందజేయాలన్నారు. ఒకసారి వాడి పడేసే ప్లాస్టిక్ వాడకాన్ని కచ్చితంగా తగ్గించి రానున్న పర్యావరణ ముప్పును నివారించాలన్నారు.కలెక్టర్ వెంట మునిసిపల్ కమిషనర్ బాపిరాజు, సహాయ కమిషనర్ గోపాలరావు, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ, శ్రీనివాస్, జిల్లా పర్యాటక అధికారి రామ్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

పచ్చని మొక్కలే భవితకు ఆధారం : ఎస్పి

పర్యావరణ పరిరక్షణ, హరితహారం అబివృద్ధికి ప్రతిఒక్కరూ తమ వంతు సహకారం అందిం చాలని జిల్లా ఎస్పీ వి .విద్యాసాగర్ నాయుడు తెలిపారు."స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణాంధ్ర" కార్యక్రమంలో భాగంగా కృష్ణా జిల్లా పోలీస్ కార్యాలయ ఆవరణలో శనివారం జిల్లా ఎస్పీ మొక్కలను నాటారు. **ప్రజాశక్తి మచిలీపట్నం రూరల్ :** స్వచ్ఛతా హీ సేవా బి2025 కార్యక్రమం లో భాగంగా "స్వచ్ఛత్సోవ" థీమ్ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ కృష్ణా యూనివర్సిటీ ఎన్సిసి కేడెట్లు పాల్గొన్నారు.స్వచ్ఛ భారత్ స్ఫూర్తితో కేడెట్లు యూనివర్సిటీ ప్రాంగణం, పరిసర ప్రాంతాల్లో శుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్సిసి అధికారి లెఫ్టినెంట్ డా. డి. రామశేఖర్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామపంచాయతీ పరిధిలో స్వచ్ఛతహి సేవ స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించారు. శనివారం గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్ పంచాయతీ ఈవో బి అనిత ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం ముందు జంగిల్ క్లియరెన్స్ నిర్వహించి మొక్కలు నాటారు. ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వార్డు సభ్యులు చెన్ను రమేష్, సచివాలయం ఉద్యోగులు శ్రీజ సుబ్ర హ్మణ్యం, నవ్య, రాంప్రసాద్, అంగన్వాడి టీచర్స్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-మోపిదేవి :** మోపిదేవి మండలం మెరకనపల్లిలో శనివారం స్వచ్ఛతే సేవ కార్యక్రమం పురస్కరించుకొని స్వచ్ఛోత్సవం నిర్వహించారు. పీఏసీఎస్ ఆవరణలో గ్రామ సర్పంచ్ ధన రాజ్యలక్ష్మి, పీఏసీఎస్ అధ్యక్షులు యర్రంశెట్టి సుబ్బారావు మొక్కలు నాటారు. టిడిపి, జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు మెరకనపల్లి సుబ్బారావు, యర్రంశెట్టి సునీల్ బాబు. కూటమి నాయకులు ఆకుల పవన్ కళ్యాణ్, ఆకుల అంజయ్య, మెరకనపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-కంకిపాడు :** తాడిగడప పురపాలక సంఘ పరిధిలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా పోరంకి సర్కిల్లో మెయిన్ రోడ్డులో మానవహారం నిర్వహించి స్వచ్ఛ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం క్యాపిటల్ హాస్పిటల్ పోరంకి వారి సహకారంతో తాడిగడప పురపాలక సంఘ పరిధిలోని పారిశుధ్య వర్కర్లకు అందరికీ వైద్య పరీక్షలు నిర్వహించారు. పెనమలూరు శాసనసభ్యులు బోడె ప్రసాద్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఈ కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్లను శాలువతో సత్కరించారు. **ప్రజాశక్తి గూడూరు :** స్వచ్ఛత హీ సేవ స్వర్ణాంధ్ర స్వచాంధ్ర కార్యక్రమం గూడూరు గ్రామ పంచాయతీ, గూడూరు మండల పరిషత్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఓవర్ హెడ్ ట్యాంక్ పరిసరాల పరిశుభ్రం చేసారు. అనంతరం కొబ్బరి ,మామిడి మొక్కలను నాటారు. గూడూరు మండల పరిషత్ అధ్యక్షులు సంగా మధుసూదనరావు జడ్పీటీసీ వేముల. సురేష్ రంగబాబు, డి సి చైర్మన్ పోతన. స్వామి, సర్పంచ్ లింగం సులోచనారాణి పాల్గొన్నారు.


మంగినపూడి బీచ్లో వ్యర్థాలు తొలగిస్తున్న కలెక్టర్, అధికారులు

విద్యార్థులకు క్రీడా దుస్తులు పంపిణీ



ప్రజాశక్తి-గన్నవరం : విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించినప్పుడే ఉత్తమ గుర్తింపు లభిస్తుందని పిఆర్కే ఫౌండేషన్ అధినేత పి. రామయిఔష్ణ అన్నారు. శనివారం స్థానిక వికెఆర్ కళాశాలలో విద్యార్థులకు క్రీడా దుస్తులను అంద జేశారు. ఈ సందర్భంగా జరిగిన సభకు ప్రిన్సిపాల్ డి. శ్రీనివాసరావు అధ్యక్షత వహించారు. రామయిఔష్ణ మాట్లాడుతూ క్రీడలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. గన్నవరం సర్పంచ్ నిడమర్తి సౌజన్య మాట్లాడుతూ గన్నవరం క్రీడలకు పెట్టింది పేరు అని చెప్పారు. ఈ కళాశాలల్లో చదువుకున్న ఎంతో మంది ఫిజికల్ డైరెక్టర్లుగా పని చేస్తున్నారని తెలిపారు. వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర వైస్ చైర్మన్ కేవీఆర్ కిషోర్, పీడీ ఎస్.వెంకటేశ్వరావు, దేవరపల్లి ఏసుబాబు, నిడమర్తి నాగేశ్వరావు, తంగిరాల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-ఘంటసాల : స్థానిక మలయాళ స్వామి పెద్దాశ్రమంలో సూరపనేని రామలింగయ్య -వెంకట రావమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి మనవడు సూరపనేని శ్రీనివాస్- నాగ ప్రియ దంపతుల ఆర్థిక సహకారంతో శనివారం తాడేపల్లిలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. చెన్నై శంకర నేత్రాలయం కంటి వైద్యశాల వైద్య బందం డాక్టర్ రంజిత్ కుమార్ డాక్టర్ టోని, డాక్టర్ ఓవియ డాక్టర్ అశ్విన్ ఆధ్వర్యంలో వివిధ గ్రామాలలో నుంచి వచ్చిన 110 మంది రోగులకు ఉచిత వైద్యపరీక్షలు జరిపి మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరం ఈనెల 26 వరకు నిర్వహించనున్నారు. ఈనెల 22 నుంచి అవసరమైన వారికి రెండు ప్రత్యేక వోల్వా బస్సుల్లో ఉచితంగా ఐఓఎల్ శస్త్ర చికిత్సలు జరుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పరుచూరి సుభాష్ చంద్రబోస్ గొర్రెపాటి సురేష్, సూరపనేని వెంకట్రావు, పెద్దాశ్రమ కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

ఉరి వేసుకుని మహిళ ఆత్మహత్య


శిరీష మృతదేహం

ప్రజాశక్తి-ఉయ్యూరు : భార్య భర్తల మధ్య విభేదా లతో వివాహిత శనివారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకుంది. ఉయ్యూరు పట్టణ పోలీసుల వివరాల ప్రకారం స్థానిక కాపుల రామాలయం సమీపాన నివసించే పువ్వాడ శిరీష(22) నాలుగు సంవత్సరాల క్రితం ముదునూరుకు చెందిన ఆరేపల్లి ప్రవీణన్ను ప్రేమించి వివాహం చేసుకుంది. ఇరువురి మధ్య విభేదాలు రావడంతో నాలుగు నెలల క్రితం ఉయ్యూరులో పుట్టింటికి వచ్చి తలితండ్రులతో కలసి ఉంటుంది. మధ్యాహ్నం ఇంటిలో ఎవరూ లేని సమయంలో ఫ్యాను ఉరివేసుకుంది. తండ్రి ఇంటికి వచ్చి చూడగా తలుపువేసుకుని ఇంటిలో ప్యాన్కు వేలాడుతూ కన్పిం ఒచింది. కిందికి దించి చూడగా అప్పటికే మతిచెందినట్టు అందిన. సమాచారం మేర సంఘటనా స్థలానికి చేరుకుని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశా లకు తరలించి ధర్యాప్తు చేస్తున్నట్టు పోలీసులు తెలిపారు.

ఆటో బోల్తా : ఎనిమిది మందికి గాయాలు



ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : మచిలీపట్నం లోని స్థానిక గోల్డ్ ప్రిన్స్ లో పనిచేస్తున్న కార్మికులతో సుల్తానగరం నుండి మచిలీపట్నంకు వెళ్తున్న ఆటో సుల్తానగరం చర్చి వద్ద బోల్తా పడింది. ప్రతి రోజూ గోల్డ్ ప్రిన్స్ పని చేస్తున్న కార్మికులు అటోలో వెళ్తూ వుంటారు. శనివారం మచిలీపట్నం వస్తుండగా సుల్తానగరం వద్ద అదుపుతప్పి ఆటో బోల్తాపడింది ఆటోలో ప్రయాణి స్తున్న ఎనిమిది మంది మహిళలకు స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు గాయాలైన మహిళలను చికిత్స నిమిత్తం మచిలీపట్నం సర్వజన ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తాలూకా పోలీసులు తెలిపారు.

తాపీ ధర్మారావుకు నివాళి

ప్రజాశక్తి - గుడివాడ : ప్రముఖ అభ్యుదయ రచయిత, కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత తాపీ ధర్మారావు(తాతాజీ) 138వ జయంతిని సాహితీ స్రవంతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక ఆంజనేయపేటలోని సిఐటియు కార్యాలయంలో నిర్వహించిన ఈకార్యక్రమంలో ఈ సందర్భంగా సాహితీ వేత్త లంక సురేంద్ర మాట్లాడుతూ సనాతన ధర్మంపై తిరుగుబాటు చేసిన తెలుగు యోధులలో తాతాజీ అగ్రగణ్యుడన్నారు. స్రవంతి సభ్యులు వై కోటేశ్వరరావు, వికె కిషోర్, అవిర్నేని వెంకటేశ్వరరావు, జిఎం పీటర్, కెటి గుప్తా, ఆర్ కొండ, కె శ్రీధర్, వసుధ బసవేశ్వరరావు, వంగా వంశీ, తదితరులు, పాల్గొన్నారు.

పోషణ మాసోత్సవం


కంకిపాడు మండలం కానూరులో పాల్గొన్న అధికారులు

ప్రజాశక్తి-కంకిపాడు : కంకిపాడు ప్రాజెక్టులోని కానూరు 505 అంగన్వాడి కేంద్రంలో శని వారం పోషణ మాసోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి కంకిపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ కే బేబీ సుకన్య పాల్గొని మాట్లాడుతూ స్థూలకాయ నివారణ, బాల్య దశ సంరక్షణ, చిన్న పిల్లల ఆహారపు అలవాట్లకు సంబంధించిన వివరాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కానూరు సెక్టార్ సూపర్వైజర్ జి విజయలక్ష్మి, అంగన్వాడి కార్యకర్తలు పి రజిని, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** స్థూలకాయం రాకుండా ఆహార నియమాలు పాటించాలని, నూనె పదార్థాలు ఎక్కువగా వాడరాదని కృష్ణాపురం సెక్టర్ సూపర్వైజర్ సాలి మున్ని సా అన్నారు. మండలంలోని అలినాకిపాలెంలోని అంగన్వాడీ కేంద్రంలో పౌష్టికార మహోత్సవ కార్యక్రమాలు జరిగాయి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అంగన్వాడీలో లభించే ఆహార పదార్థాలు గర్భిణీలు, బాలింతలు తీసుకోవాలన్నారు.



గురజాడకు నివాళులర్పిస్తున్న ఎంవి.స్.శర్మ, డి.వి.కృష్ణ తదితరులు

నందిగామలో గురజాడ జయంతి వేడుకలు

ప్రజాశక్తి - నందిగామ : సంఘ సంస్కర్త, కవి, రచయిత గురజాడ అప్పారావు జయంతి వేడుకలు శనివారం నందిగామలో ఘనంగా జరిగాయి. ముందుగా గురజాడ చిత్ర పటానికి సిపిఎం రాష్ట్ర నాయకులు ఎం.వి.ఎస్.శర్మ పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజంలో చైతన్య తీసుకురావడానికి గురజాడ చేసిన కృషి ఈ సందర్భంగా గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్, ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, జిల్లా నాయకులు ఎ.వెంకటేశ్వరరావు, బోయి సత్యబాబు, నందిగామ కార్యదర్శి కాటారపు గోపాల్, నాయకులు సయ్యద్ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

అనధికార లేఅవుట్లు ధ్వంసం

ప్రజాశక్తి-కంచికచర్ల



కంచికచర్లలో ఎటువంటి అనుమతులు లేకుండా అమ్మకాలు కొనసాగిస్తున్న అనధికార లేఅవుట్లను సిఆర్‌డిఎ అధికారులు శనివారం ధ్వంసం చేశారు. గ్రావెల్ రోడ్లను ప్లాట్లుగా విభజించి వేసిన రాళ్లను జెసిబి సహాయంతో తొలగించారు. ఈ సందర్భంగా సిఆర్డిఏ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వెంకయ్య మాట్లాడుతూ ప్రజలు అనధికార లేఔట్లను గుడ్డిగా నమ్మి మోసపోవద్దని తెలిపారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధరావతు చెల్లించి సిఆర్డిఏ అనుమతులు పొందిన ప్లాట్లను మాత్రమే ప్రజలు కొనుగోలు చేయాలని సూచించారు. జుజ్జూరు రోడ్డు ప్రక్కన వేసిన ప్లాట్లకు ఎటువంటి అనుమతులు లేకపోవడంతో రాళ్ళను తొలగించడం జరిగిందన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

కూటమి హయాంలో స్థిరాస్తి రంగానికి ఊపు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ :



గత ప్రభుత్వ నిర్ణయాలతో రాష్ట్ర స్థిరాస్తి రంగం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొందని, కూటమి ప్రభుత్వ హయాంలో ఊపందుకుందని శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానం నూతన ఛైర్మన్ బొర్రా రాధాకష్ణ (గాంధీ) వ్యాఖ్యానించారు. నగరంలోని ఏ కన్వెన్షన్‌లో జరుగుతున్న నారెడ్కో అమరావతి ప్రాపర్టీ ఫెస్టివల్ శనివారం రెండో రోజు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై, సందర్శకుల కోసం ఏర్పాటు చేసిన లక్కీ డ్రాను ప్రారంభించి విజేతలను ప్రకటించారు. ఈ సందర్భంగా బొర్రా మాట్లాడుతూ విజయవాడ, అమరావతి ప్రాంతాలు రాష్ట్ర భవిష్యత్తుకు కేంద్ర బిందువు వంటివని అన్నారు. విఎంసిలో టిడిపి పక్ష నేత నెలిబండ్ల బాలస్వామి మాట్లాడుతూ రియల్ ఎస్టేట్ రంగం మళ్లీ పుంజుకోవడానికి ప్రభుత్వం తీసుకుందన్నారు. కార్యక్రమంలో నారెడ్కో సెంట్రల్ జోన్ ఛైర్మెన్ సందీప్ మండవ, రాష్ట్ర నిర్వహక కార్యదర్శి కిరణ్ పాల్గొన్నారు.

ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణపై నిరసన

ప్రజాశక్తి - విజయవాడ : పిపిపి విధానంలో ప్రభుత్వ వైద్య కళాశాలల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని ఉప సంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ శనివారం పిడిఎస్ఒ ఆధ్వర్యాన విజయవాడ ధర్నా చౌక్ వద్ద ఆందోళన నిర్వహించారు. ఈకార్యక్రమంలో పిడిఎస్ఒ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. భాస్కర్ మాట్లాడుతూ ప్రభుత్వం తన నిర్ణయాన్ని ఉపసంహరించుకోకపోతే ఆందోళనను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు ఎల్.భాను, ఎస్.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను ఉపసంహరించుకోవాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు రాంభూపాల్ డిమాండ్

ప్రజాశక్తి - నందిగామ : పిపిపి పద్ధతిలో ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను వెంటనే ఉప సంహరించుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు రాంభూపాల్ డిమాండ్ చేశారు. ఎన్‌టిఆర్ జిల్లా నందిగామలో ఆయన శనివారం మీడియాతో మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణతో వైద్య విద్య సామాన్యులకు అందుబాటులో లేకుండా పోతుందన్నారు. ప్రజారోగ్య వ్యవస్థ దెబ్బతింటుందన్నారు. వివిధ రకాల వస్తువులపై కేంద్రం జిఎస్‌టిని తగ్గించిందని చెప్పి హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారని, కానీ ఈ తగ్గింపుతో సామాన్యులకు ఒరిగేమీ ఉండదని అన్నారు. కార్మికుల పని సమయాన్ని 13 గంటలకు పెంచటం సరి కాదన్నారు. దేశ సంపదను కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు దోచి పెడుతోందని ఆగ్రహం వ్యక్తం చేశారు.



మీడియాతో మాట్లాడుతున్న రాం భూపాల్

దళితులు, గిరిజనులు, మహిళలు, మైనారిటీలపై దాడులు పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ఉప్పు నిప్పుగా ఉంటున్న టిడిపి కూటమి – వైసిపి నేతలు కేంద్రంలో మాత్రం బిజెపితో అంటకాగుతూ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. మీడియా సమావేశంలో సిపిఎం ఎన్టీఆర్ జిల్లా కార్యదర్శి డివి.కృష్ణ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కోట కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి సాగుకు ప్రోత్సాహం

ప్రజాశక్తి – తిరువూరు

ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వం తగిన ప్రోత్సాహలు అందిస్తుందని రైతు సాధికార సంస్థ ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ విజయ్ కుమార్ తెలిపారు. తిరువూరు మండలంలోని కాకర్ల శివారు రామ న్నపాలెంలో ప్రకృతి సేద్యం చేస్తున్న రైతుల పొలాలను రాష్ట్ర వ్యవసాయ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ రాజశేఖర్, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ సాయిప్రసాద్‌తో కలిసి శనివారం పరిశీలించారు. డ్రం సీడర్ పద్ధతిలో వరిసాగు చేయడంలో కలిగే లాభాలను రైతులకు వివరించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజరు శంకర్ నాయక్, డీఏవో విజయకుమారి, తిరువూరు మండల వ్యవసాయాధికారి పద్మ తదితరులు పాల్గొన్నా రు.

నూతన కానిస్టేబుళ్లకు అభినందన

ప్రజాశక్తి-విస్సన్నపేట



విస్సన్నపేట మండలం నుండి నూతనంగా కానిస్టేబుల్ ఉద్యోగానికి ఎంపికైన 9 మందిని శనివారం విస్సన్నపేట ఎస్ఐ గరికపాటి రామకృష్ణ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. న్యాయం కోసం స్టేషన్‌కు వచ్చే బాధితులకు ఉండగా ఉండాలని, ప్రజలతో స్నేహ పూర్వకంగా ఉండాలని తెలిపారు. భవిషత్తులోఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు.

అభ్యుదయ కవులకు ఆద్యుడు గురజాడ

ప్రజాశక్తి – తిరువూరు

సామాజిక సమస్యలు, రుగ్మతలపై గళమెత్తిన అభ్యుదయ కవితా పితామహుడు గురజాడ అప్పారావు నేటి రచయితలకు ఆదర్శమని తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సత్యనారాయణరాజు అన్నారు. గురజాడ జయంతి సందర్భంగా శనివారం పాఠశాలలో ఆయన చిత్రపటానికి ఉపాధ్యాయులు పూల మాలలు వేసి నివాళులర్పించారు.

వికాస్‌లో ముగిసిన అంతర్జాతీయ సదస్సు

ప్రజాశక్తి-విజయవాడ రూరల్



విజయవాడ రూరల్ మండలం నున్నలోని వికాస్ గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూట్ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించిన మొదటి అంతర్జాతీయ సదస్సు శనివారంతో విజయవంతంగా ముగిసింది. రెండు రోజుల సదస్సులో మొత్తం 93 ఆన్‌లైన్ పేపర్ ప్రెజెంటేషన్స్, 25 ఆఫ్‌లైన్ పేపర్ ప్రెజెంటేషన్స్ మొత్తం 118 పత్ర సమర్పణలు చేశారు. వాటిలోంచి 11 ఉత్తమ పత్రాలను ఎంపిక చేసి సత్కరించారు. ఈ ఉత్తమ పత్రాలు కృత్రిమ మేధ అనువర్తనాలు, డేటా భద్రత, సైబర్ సెక్యూరిటీ, ప్రత్యామ్నాయ ఇంధనాలు, ఆధునిక నగర నిర్మాణం, వ్యవసాయంలో మరియు ఫార్మా లైఫ్ సైన్సెస్‌లో ఐఒటి వినియోగం వంటి నూతన సాంకేతిక రంగాలకు సంబంధించినవిగా నిలిచాయి. సదస్సు ముగింపు కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.ఎస్. శ్రీనివాస్ ప్రధాన అతిథిగా హాజరై విజేతలకు ఉత్తమ పత్ర అవార్డులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో కళాశాల కార్యదర్శి ఎన్. సత్యనారాయణ రెడ్డి, ప్రొఫెసర్ డాక్టర్ చల్ల కిశోర్ రెడ్డిని సన్మానించి, ప్రశంసా పత్రం, జ్ఞాపిక అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఎన్.సత్యనారాయణ రెడ్డి, కాన్ఫరెన్స్ కన్వీనర్ డాక్టర్ పి.వి.ఎల్.ఎన్. ఫణి, ప్రొఫెసర్ చి.కిశోర్ రెడ్డి, సిఎస్ఈ విభాగాధిపతి టి. కిశోర్ రెడ్డి, ఈసిఇ విభాగాధిపతి జి. శేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అవగాహన అవసరం

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మద్దులపర్వ గ్రామంలో "స్వస్తి నారి స్వశక్తి పరివార్ అభియాన్ " కార్యక్రమం శనివారం జరిగింది. గ్రామ సర్పంచ్ వెలివెల నాగేంద్ర అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ భాస్కరరెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ఆరోగ్యంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా 98 మందికి రక్తపోటు, మధుమేహం, హీమోగ్లోబిన్, కేన్సర్ పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ రాంకుమార్, భవ్య, నాగలక్ష్మి, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చిల్లకల్లులో పోషకాహార మాసోత్సవాలు

ప్రజాశక్తి -వత్సవాయి : పెనుగంచిప్రోలు గ్రామంలోని చిల్లకల్లు ప్రాజెక్టు పరిధిలో పోషకాహార మాసోత్సవం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రీ స్కూల్ పిల్లలకు ఎపిఎఆర్ఐడిల గురించి ఎలా చేయాలో తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో పెనుగంచిప్రోలు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ వేల్పుల పద్మ కుమారి, ఈవో శ్యామ్, ఎండిఓ శ్రీను, డిప్యూటీ ఎండిఓ సుబ్బారావు, గర్భిణులు, బాలింతలు, ఎఎన్ఎంలు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జెఎసి నేతలు

స్థానిక ఎన్నికల్లో కాపులకు ప్రాధాన్యతనివ్వాలి

ప్రజాశక్తి – విజయవాడ అర్బన్

కాపులకు నామినేటెడ్, స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కాపు రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు చల్లమల్ల ప్రసాదరావు డిమాండ్ చేశారు. గాంధీనగర్లోని ఒక హోటల్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కాపు జేఏసీ నేతలు చల్లమల్ల ప్రసాదరావు, అమ్మ శ్రీనివాస్ రావు, చందు భవన్నారాయణ మాట్లాడుతూ కృష్ణాజిల్లాకు వంగవీటి రంగా పేరు పెట్టడంతో పాటు, టిడిపి కోసం అహర్నిశలు కృషిచేసిన వంగవీటి రాధాకు ఆయన హోదాకు తగ్గట్టుగా పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాపులను విస్మరిస్తే వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాపుల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. సమావేశంలో కాపు జేపీసీ నేతలు జానపాముల నాగబాబు , కర్రి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


ఉచిత వైద్య శిబిరానికి అనూహ్య స్పందన

విజయవాడ : సూర్యారావుపేట జగడంవారి వీధిలోని డాక్టర్ అర్చన కిడ్నీ అండ్ స్కిన్ కేర్ ఆసుపత్రిలో శనివారం ఉచిత మెగా వైద్యశిబిరాన్ని డాక్టర్లు శశిధర్ గొరిపర్తి, అర్చనామాధరి గొరిపర్తి నిర్వహించారు. కృష్ణా, ఎన్టీఆర్ జిల్లాలతో పాటుగా గుంటూరు జిల్లాకు చెందిన పలువురు రోగులు కిడ్నీ, చర్మవ్యాధులకు సంబంధించిన వైద్యసేవలను ఉచితంగా పొందారు. పలు ఫార్మశీ కంపెనీ ప్రతినిధులతోపాటుగా ఆసుపత్రి సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్లు శశిధర్ గొరిపర్తి, డాక్టర్ అర్చనా మాధురి మాట్లాడుతూ సామాజిక సేవలో భాగంగా కిడ్నీ, చర్మవ్యాధులకు ఉచితంగా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ వైద్య పరీక్షలు నిర్వహించటంతోపాటుగా మందుల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య పరంగా ఎలాంటి సమస్యలు వచ్చినా ప్రాథమిక స్థాయిలోనే వైద్యులను సంప్రదించాలన్నారు. వ్యాధులను నిర్లక్ష్యం చేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొవాల్సి వస్తుందని తెలిపారు.

వెలంపల్లిని కలిసిన వైసిపి నేత గొలగాని శ్రీనివాసరావు

ప్రజాశక్తి- విజయవాడ సిటీ

స్థానిక బ్రాహ్మణ వీధిలోని వైసిపి విజయవాడ పశ్చిమ కార్యాలయంలో శనివారం ఇటీవల నూతనంగా ఏలూరు జిల్లా వైసిపి బిసి సెల్ ఇంచార్జ్‌గా నియమితులైన వైసిపి రాష్ట్ర బిసి సెల్ ప్రధాన కార్యదర్శి గొలగాని శ్రీనివాసరావు మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావుని కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గొలగాని శ్రీనివాసరావును వెలంపల్లి శాలువాతో సన్మానించారు. వైసిపి బలోపేతానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



అరకొర జీతాలతో వీఆర్ఏల ఇబ్బందులు



ప్రజాశక్తి-గన్నవరం : రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 20,000 మంది గ్రామ రెవెన్యూ సహాయకులుగా సేవలు అందిస్తున్నారు. కృష్ణాజిల్లాలో 2500 మంది ప్రజలకు రెవెన్యూ సేవలను చేరువ చేస్తున్నారు. అటు ప్రజలకు, ఇటు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రతి పథకాన్ని ప్రజలకు అత్యంత సేవ చేయుచు కీలకమైన బాధ్యతలు నిర్వహించడం జరుగుతుంది. గత ప్రభుత్వం గానీ, ప్రస్తుత కూటమి ప్రభుత్వం గానీ వీఆర్ఏలపై చిన్నచూపు చూస్తూ వారి సమస్యలను పట్టించుకోవడం లేదు. దానికి ప్రధాన కారణం రెవెన్యూ డిపార్ట్మెంట్ వీఆర్ఏలను పార్ట్ టైం ఎంప్లాయిస్‌గా పరిగణిస్తోంది. కానీ కిందిస్థాయిలో వీఆర్ఏలతో వెట్టి చాకిరి చేపిస్తూ వారిని సమదోపిడి గురిచేస్తూ పూర్తి స్థాయి ఉద్యోగుల కన్నా దారుణంగా వాడుకోవడం జరుగుతుంది. కాబట్టి సిసిఎల్ఏ ప్రభుత్వం పూర్తి స్థాయిలో వీఆర్ఏలు ఎదుర్కొన్న సమస్యలపై క్షుణ్ణంగా క్షేత్రస్థాయిలో పరిశీలించి వాళ్ల ఆఫీసులను వదిలి బయటకు వచ్చి క్షేత్ర పరిశీలన చేస్తే వారి సమస్యల అర్థం అవుతాయి.

రూ. పదివేల తో కుటుంబం ఎలా బతకాలి : గుండాల రామకృష్ణ, కార్యదర్శి,



ఏళ్ల తరబడి పనిచేస్తున్న తమకు వచ్చే జీతం 10,500. భార్య, భర్త ఇద్దరు పిల్లలు, తల్లిదండ్రులు వీళ్ళందరూ దానితో ఎలా బతుకుతారో ప్రభుత్వమే చెప్పాలి. రెవిన్యూ ఉద్యోగం చేస్తున్నామని గొప్పగా చెబుతున్న మాకు అప్పుల బాధలు, జీతం చాలా అవస్థలు వెంటాడుతున్నాయి. వెట్టి చాకిరీలో మగ్గిపోతున్నాం. మేము అడిగేది న్యాయమైన కోరికలు. వాటిని అమలు పరచాలి.

ప్రభుత్వ ధోరణి మారాలి
పూర్ణచంద్రరావు మండల అధ్యక్షుడు,



వీఆర్ఏల సమస్యల విషయంలో ప్రభుత్వ ధరణి మారాలి. అధికారులకు, ప్రభుత్వానికి తెలియ చెప్పడానికి మాత్రమే ఈ నిరసన కార్యక్రమాలు చేపడుతున్నాం. పాలకులు వాస్తవాలను గ్రహించి వెంటనే చర్చల ద్వారా సమస్యల పరిష్కారానికి అంగీకారం తెలపాలి.

మా సమస్యల గోడు పట్టడం లేదు
పి.స్వర్ణలత, సూరంపల్లి



2012 సంవత్సరంలో వీఆర్ఏ ఉద్యోగంలోకి జాయిన్ అయ్యాం. దశాబ్ద కాలం గడుస్తున్నా ప్రభుత్వ వ్యవస్థల్లో ఎగ్జామ్ ద్వారా వచ్చి ప్రభుత్వం చేపట్టే పథకాలన్నీ, భూములను ఆన్లైన్ చేయడం, రైతులకు పారదర్శకంగా రెవెన్యూ సేవలు అందిస్తున్నాం. మా సమస్యల గోడు ప్రభుత్వానికి పట్టడం లేదనే బాధ వేధిస్తోంది.

దసరా సెలవుల్లో పాఠశాలలు నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలి : ఎస్ఎఫ్ఐ



ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : దసర సెలవుల్లో నిబంధనలకు విరుద్ధంగా పాఠశాలలు నిర్వహించే వారిపై చర్యలు తీసుకో వాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శని వారం విద్యాశాఖ సహాయ సంచాలకులు ఎం.విద్యాలతకు వినతి పత్రం అందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ కష్ణాజిల్లా కార్యదర్శి ఎస్.సమరం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఈనెల 22 నుండి అక్టోబర్ 2,వ తేదీ వరకు దసరా ఉత్సవాలు నిమిత్తం ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రవేట్ ఆర్ కార్పొరేట్ స్కూళ్లకు సెలవులు ప్రకటించిందన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు ప్రభుత్వ ఆదేశాలు నిబంధనలు పాటించకుండా సెలవు దినాల్లో పాఠశాలలు నిర్వహిస్తే వాటిపై చర్యలు తీసుకోవాలని వాటి గుర్తింపు రద్దు చేయాలని డిమాండ్ చేశారు.వినతి పత్రం ఇచ్చిన వారిలో ఎస్ఎఫ్ఐ ఉపాధ్యక్షులు కీర్తి, మచిలీపట్నం మండల కార్యదర్శి ప్రదీప్, జిల్లా కమిటీ సభ్యులు బి పూజిత ,బషీమ్ మండల కమిటీ సభ్యులు జైకర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



కె.దేవీశ్రావణికి సర్టిఫికెట్ అందజేస్తున్న ఎంకె బాబు

కరాటేలో శ్రావణికి బ్లాక్‌బెల్ట్

ప్రజాశక్తి-ఉయ్యూరు : కరాటే బెల్ట్ టెస్టో ఎంకె ఇంగ్లీషుమీడియం హైస్కూల్ విద్యార్థిని కె. దేవీశ్రావణి ప్రతిభకనపరచి బ్లాక్ బెల్ట్ సాధించింది. సెవెన్త్ డాన్ బ్లాక్ బెల్ట్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యం ంలో శనివారం స్కూల్లో నిర్వహించిన పోటీల్లో పలువురు విద్యార్థులు పాల్గొనగా దేవీ శ్రావణి విశిష్ట ప్రతిభకనపరచి టెస్టుల్లో చివరిదైన బ్లాక్ బెల్ట్ కైవసం చేసుకున్నట్టు స్కూల్ డైరెక్టర్ ఎంకె బాబు తెలిపారు. చదువుతో పాటు స్వీయరక్షణకు కరాటే అవసరమని ఆసక్తికల విద్యార్థులకు కరాటేలో చక్కని తర్ఫీదు నిస్తుమన్నారు. కరాటే కోచ్ రామకష్ణ, సెవెన్త్ డాన్ బ్లాక్ బెల్ట్ ఏపీ టెక్నికల్ డైరెక్టర్ వెంకటేశ్వరరావు దేవీ శ్రావణిని అభిన ందించారు.

బెరాకా మినిస్ట్రీస్ సేవలు స్ఫూర్తిదాయకం : మంత్రి

ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : పెద వర్గాల వారికి బెరాకా మినిస్ట్రీస్ వారు అందిస్తున్న ఆర్థిక సహకారం ఎంతో స్ఫూర్తిదాయకం అని రాష్ట్ర భూగర్భ, గనులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర కొనియాడారు. వివిధ ప్రాంతాలకు చెందిన 29 మంది లబ్ది దారులకు విద్యా,వైద్య ఖర్చుల నిమిత్తం సుమారు 11 లక్షల రూపాయల విలువ గల చెక్‌లను స్థానిక రహదారులు భావనల శాఖ అతిథి గృహంలో మంత్రి కొల్లు రవీంద్ర చేతులు మీదుగా లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ విద్యా వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహకారం అందిస్తున్న బెరాకా మినిస్ట్రీస్ సహాయ సహకారాలు ఎంతో స్ఫూర్తి దాయకం అని కొనియాడారు. బెరాకా మినిస్ట్రీస్ అధినేత బి.స్.కిరణ్ పాల్, వైస్ ప్రెసిడెంట్ తిరుమాని వెంకటేశ్వరరావు, సభ్యులు కప్పిరి ఆశీర్వాదం, నాగిశెట్టి దానియేలు, లోగిశెట్టి స్వామి, వలివేటి వంశీ పాల్గొన్నారు.



చెక్‌లు అందిస్తున్నమంత్రి కొల్లు రవీంద్ర

అధికారులు సమన్వయంతో సేవలందించాలి : ఎంపిపి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు : అధికారులంతా సమన్వ యంతో పనిచేసి ప్రజలకు సేవలు అందించాలని ఎంపీపీ ఈడుపుగంటి రాజామణి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు వారి నివేదికలను,వారు నిర్వహిస్తున్న పనులను వివరించారు. తోట్లవల్లూరు సర్పంచి పెనుమత్స రాధిక మాట్లాడుతూ ఇసుక తోలకాలు విపరీతంగా ఉన్నాయని, రోడ్లమీద దుమ్ము విపరీతంగా రేగుతున్నప్పటికీ కనీసం నీటిని కూడా చల్లించడం లేదని అన్నారు. కళ్ళం శివారెడ్డి మాట్లాడుతూ కరకట్ట వెంబడి గ్రామాలలో మద్యం బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోయాయని, ఎక్సైజ్ శాఖ



మామూళ్ళ మత్తులో ఉండి పట్టించుకోడంలేదన్నారు. పాములులంక సర్పంచి శీలం రమేష్, ఎంపీటీసీ మెల్లంపల్లి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తమ గ్రామంలో పాఠశాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. జడ్పిటిసి జొన్నల రామ్మోహన్ రెడ్డి, ఇన్చార్జి ఎంపి డిఓ ఉదయభాస్కర్, తాసిల్దార్ కుసుమకుమారి అన్ని గ్రామాల కార్యదర్శులు, సర్పంచులు, ఎంపిటిసిలు పాల్గొన్నారు.

విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం) : విద్యార్థుల్లో ప్రతిభను ప్రోత్సహిస్తూ పోటీతత్వం పెంచేందుకు నగదు ప్రోత్సాహకాలు అందిస్తున్నట్టు లయన్స్ క్లబ్ కార్యదర్శి మాకినేని శ్రీనివాసరావు, కోశాధికారి అక్కినేని రాఘవేంద్రరావు తెలిపారు. వేలేరు హైస్కూల్లో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలను అందజేసి అభినందించారు. ప్రవాసాంధ్రులు వల్లంకొండ కిరణ్, రఘుచరణ్ సోదరులు తమ తండ్రి సత్యనారాయణ జ్ఞాపకార్థం 6 నుంచి 10వ తరగతి వరకు చదువులో ప్రతిభ చూపిన ఐదుగురు విద్యార్థులకు ఒక్కొక్కరికి 5000 రూపాయల చొప్పున మొత్తం 25000 రూపాయల నగదు ప్రోత్సాహకాలను లయన్స్ సభ్యుడు మత్తి రాంబాబు ద్వారా అందజేసినట్లు హెచ్ ఎం కొమ్మా విజయ్ వివరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సభ్యులు నందిగం స్వామి, కల్లేపల్లి నారాయణరావు, కలపాల రంగారావు ,నండూరి శర్మ, పాల్గొన్నారు

అన్నసమారాధన

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : డోకిపర్రు భూ సమేత శ్రీ వెంకటేశ్వర స్వామివారి ఆలయంలో భక్తులకు వనివారం భారీ అన్నసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మెయిల్ ప్రతినిధి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల చేతుల మీదుగా ప్రారంభించారు. మెయిల్ మేనేజింగ్ డైరెక్టర్ పురిటిపాటి వెంకట కష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థికసాయంతో జరిగిందని నిర్వాహకులు తెలిపారు. 8 వేల మంది భక్తులు అన్నప్రసాదాల్ని స్వీకరించారన్నారు.

కానిస్టేబుల్ నుంచి టీచర్ పోస్టుకు ఎంపిక



ప్రజాశక్తి-కోడూరు : కానిస్టేబుల్ నుంచి ఉపాధ్యాయురాలిగా రాణించడం అనేది విద్యా సాధన, కష్టపడి పనిచేయడం వల్ల సాధ్యమవుతుందని ముప్పిరిశెట్టి అనూష నిరూపించింది. కోడూరు మండలం విశ్వనాధపల్లి గ్రామానికి చెందిన ముప్పి రిశెట్టి అనూష గత 5 సంవత్సరాలుగా కోడూరులో కానిస్టేబుల్‌గా బాధ్యతలు నిర్వహిస్తూ తమ లక్ష్యాలను మర్చిపోకుండా, ఉపాధ్యాయ వృత్తిలో రాణించడం కోసం ప్రయత్నాలు చేసి, పట్టుదలతో 2025 డీఎస్సీ లో ఉత్తీర్ణత సాధించింది. ఒక సామాన్య రైతు కుటుంబంలో జన్మించి పోలీసు కానిస్టేబుల్ ఉద్యోగం సాధించినప్పటికీ తమ కలలను నెరవేర్చుకోవడానికి ఉపాధ్యాయ ఉద్యోగం కోసం ప్రయత్నించి, డీఎస్సీ పరీక్షలో విజయం సాధించి ఉపాధ్యాయురాలిగా మారింది. 2018 లో డీఎస్సీ రాసి ఉత్తీర్ణత సాధించలేనప్పటికీ నిరుత్సాహపడక నిరంతర కృషి, పట్టుదల, లక్ష్య సాధన పట్ల అంకితభావంతో పని చేస్తే విజయం సాధ్యమవుతుందని 2020లో పోలీస్ కానిస్టేబుల్ వాత పరీక్షలో విజయం సాధించింది. ఈ విజయం నాకు ప్రోత్సాహం అందించిన కుటుంబ సభ్యులకు అంకితమని, ఇకపై మంచి ఉపాధ్యాయు రాలిగా విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దటమే నా లక్ష్యం అని పేర్కొంది. కానిస్టేబుల్ నుంచి ఉపాధ్యాయురాలుగా రాణించిన అనూషను కుటుంబ సభ్యులు, పోలీస్ అధికారులు అభినందించారు.

క్రీడల్లో విజేతలకు బహుమతులు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీల్లో గెలుపొందిన విజేతలకు శనివారం బహుమతులు ప్రదానం చేసారు. బ్యాడ్మింటన్ (పురుషులు, మహిళలు), చెస్ (పురుషులు, మహిళలు), టేబుల్ టెన్నిస్ (పురుషులు, మహిళలు), వక్తృత్వ పోటీల లో విజేతలకు బహుమతులు అందచేశారు.ఉపకులపతి ఆచార్య కె రాంజీ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్ ఉష, రెక్టర్ ఆచార్య ఎంవి బసవేశ్వరరావు, క్రీడా బోర్డు కార్యదర్శి డా నవీన లావణ్య లత, ఫైనాన్స్ ఆఫీసర్ రత్నన్ చేతుల మీదుగా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అనుబంధ కళాశాలల ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.



విజేతలకు బహుతులు అందిస్తున్న దృశ్యం



జిల్లా జడ్జిని కలిసిన ఎస్పి

ప్రజాశక్తి-మచిలీపట్నంఅర్బన్ : కృష్ణాజిల్లా నూతన ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన వి .విద్యాసాగర్ నాయుడు కృష్ణాజిల్లా ప్రధాన న్యాయమూర్తి గుర్రాల గోపిని ఆయన కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. ప్రజలకు సత్వర న్యాయం అందించే దిశగా న్యాయవ్యవస్థ, భద్రతా వ్యవస్థలు పరస్పర సహకారంతో సమర్థవంతంగా పని చేయాలని ఇరువురు ఆకాంక్షించారు.

అమరేశ్వరునికి రూ.1.15 లక్షల ఆదాయం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : మండలంలోని అంగలూరులో వేంచేసిన శ్రీ అమరేశ్వర స్వామి వారి దేవస్థానంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీని శనివారం లెక్కించారు. ఈ లెక్కింపుతో స్వామి వారికి రూ.1,15, 508 ఆదాయం వచ్చిందని ఆలయ ఇన్‌చార్జి ఈఓ, మోటూరు శ్రీ సీతారామ స్వామి వారి దేవస్థాన ఈఓ జి.నాగ మౌనిక తెలిపారు. ఆలయ ఎక్స్ చైర్మన్ త్రిపురనేని సురేష్, ఆలయ అర్చకులు పాలపర్తి నరసింహారావు, సిహెచ్. సత్యనారాయణ, గ్రామస్తుల సమక్షంలో లెక్కింపు చేపట్టారు.



హుండీ నగదు లెక్కిస్తున్న దృశ్యం

ఆట వస్తువులు అందజేత

ప్రజాశక్తి-వత్సవాయి



క్రీడలు శారీరక, మానసిక అభివృద్ధికి దోహదం చేస్తాయని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. మండలంలోని భీమ వరం గ్రామంలోని జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు తన సొంత ఖర్చులతో వాలీ బాల్స్, వాలీబాల్ నెట్లు, క్యారం బోర్డులు, ఛెష్ బోర్డులు, టెక్నిక్ రాకెట్లు, నెట్స్, సెటిల్ బ్యాట్స్, స్కిప్పింగ్ రోప్స్, వంటి ఆట వస్తువులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటల ద్వారా క్రమశిక్షణ, జట్టు భావన, ఓర్పు, ధైర్యం వంటి విలువలు పెరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, ఎంఇఒ నాగరాజు, మండల సమైక్య అధ్యక్షురాలు సాగర్ల కృష్ణవేణి, షేక్ ఇద్రైతుల్లా, షేక్ జానీ, షేక్ మజీద్, వంగూరి కోటేశ్వరరావు, వసంత శ్రీనివాసరావు, గడ్డిపర్తి రాంబాబు, కాశీం అలీ, ధర్మయ్య, వేమవరపు రాజు, షేక్ బాజీ, కారుపాటి ఏసుబాబు, స్కూల్ అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాశక్తి-రెడ్డిగూడెం : "స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర' పథకంలో భాగంగా శనివారం రెడ్డిగూడెం మండల పరిషత్ కార్యాలయంలో పరిశుభ్రతా కార్యక్రమంా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ముప్పిడి నాగేశ్వరరెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. పరిశు భ్రత, పచ్చదనం సమాజానికి ఎంతో అవసరమని, ఒక చెట్టు నాటడం అంటే భవిష్యత్తు తరాల కోసం మేలు చేయడమేనని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లాది రాణి, ఎంపిడిఓ టికెవి రమణ, ఈఓపిఆర్డీ ప్రభాకర రావు, గ్రామ పంచాయతీ కార్యదర్శి రామారావు, పిఎసిఎస్ చైర్మన్ సుబ్బారెడ్డి, పాల్గొన్నారు.

స్కిల్ డెవలప్‌మెంట్‌పై వర్క్‌షాప్

ప్రజాశక్తి–మైలవరం : స్థానిక లకిరెడ్డి బాలీరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఎపిఎంఎస్ఎంఇ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ఎంటర్ ప్రేన్యూర్ షిప్ కం స్కిల్ డెవలప్మెంట్ ప్రోగ్రామ్‌ను ఎంఎస్ఎంఈ టెక్నాలజీ సెంటర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ జి.ప్రసాద రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ బ్యాంకు మద్దతుతో, ఎంఎస్ఎంఈ మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వ సొసైటీ సహకారంతో ఈ కార్యక్రమం నిర్వహించబడుతుందన్నారు. ఎల్‌బిఆర్‌సి ఈ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు మాట్లాడుతూ యువ ఇంజనీర్లకు ఒక ముఖ్యమైన సామర్థ్యాన్ని పెంపొందించే కార్యక్రమంగా ఈ వర్క్‌షాప్ పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రసిడెంట్ జి.శ్రీనివాసరెడ్డి, వివిధ విభాగాల హెచ్‌ఓడిలు పాల్గొన్నారు.

లీలావతి గిరిజన పాఠశాలలో దసరా వేడుకలు



ప్రజాశక్తి-మైలవరం : స్థానిక లీలావతి గిరిజన పాఠశాలలో శనివారం దసరా ప్రారంభ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఉడత లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పండుగలు సంస్కృతి, సంప్రదాయాలకు నిలయాలని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు రాజరాజేశ్వరి, మహాలక్ష్మి దేవి, లలితాదేవి, మహిషాసుర మర్దిని, బాలా త్రిపుర సుందరి, గాయత్రీ దేవి తదితర వేషధారణలతో అలరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కార్యదర్శి రాధాకుమారి, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

పని గంటల పెంపు దారుణం : సిఐటియు

ప్రజాశక్తి–నందిగామ : రాష్ట్ర ప్రభుత్వం పని గంటలు పెంచుతూ చేసిన చట్ట సవరణలను ఉపసంహరించుకోవాలని సిఐటియు ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎ వెంకటేశ్వరరావు, ఎన్‌సిహెచ్ శ్రీనివాస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం వారు ఒక ప్రకటన విడుదల చేశారు. రోజుకు 8 గంటల పని విధానం స్థానంలో 12 గంటల వరకు స్ప్రెడ్ అవర్స్ పేరుతో పనిచేయించుకోవచ్చని, వారానికి 48 గంటల పని దినమని మరో పక్కన కార్మికుల శ్రమను దోపిడీ చేసే విధంగా పని గంటలను పెంచుతూ తీసుకున్న నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే కార్మికులు అధిక శ్రమతో బాధపడుతున్నారని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచడంలేదని, ఈ క్రమంలో పని గంటల పెంపు దుర్మార్గ చర్యని పేర్కొన్నారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, స్పీడ్ అఫ్ డూయింగ్ బిజినెస్ పేరుతో కార్పొరేట్ల సేవలో చంద్రబాబు ప్రభుత్వం తరిస్తోందన్నారు. అసెంబ్లీలో చేసిన చట్టాలను వెనక్కి తీసుకోకపోతే రాబోయే కాలంలో పెద్ద ఎత్తున పోరాటానికి సన్నద్ధం అవుతామని హెచ్చరించారు. సమావేశంలో ఎన్‌టిఆర్ జిల్లా కార్యదర్శి ఎ కమల, కె గోపాల్, కె దుర్గారావు, ఎన్ నాగేశ్వరరావు, ఎం మహేష్, సిహెచ్ సుధాకర్, బి.వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

వత్సవాయిలో 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర'

ప్రజాశక్తి–వత్సవాయి



వత్సవాయి మండలం భీమవరం గ్రామంలో శనివారం "స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్గయ్యపేట శాసనసభ్యులు శ్రీ శ్రీరాం రాజగోపాల్, ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశా పాల్గొని మొక్కలు నాటారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. బాలింతలకు శ్రీమంతం చేసి అక్షింతలు వేశారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్రతో శుభ్రమైన, ఆరోగ్యకరమైన రాష్ట్ర నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. కలెక్టర్ లక్ష్మీశా మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటిస్తూ సమాజానికి సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఒ లావణ్య కుమారి, ఆర్‌డిఒ బాలకృష్ణ, టిడిపి వత్సవాయి మండల అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, ఎంపీడీవో నితిన్, ఎంఇఒ నాగరాజు, సర్పంచ్ కారుపాటి మాధురి, ఎంపిపి కొలుసు రమాదేవి, విజయ డైరీ డైరెక్టర్ ఇంజం రామారావు, సొసైటీ చైర్మన్ ఇధైయితుల్లా, పాల్గొన్నారు.

విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలన

ప్రజాశక్తి–జగ్గయ్యపేట : పాఠశాల విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల పరిశీలనలో భాగంగా డైట్ అంగలూరు సీనియర్ లెక్చరర్ లలిత మోహన్, జగ్గయ్యపేట మండల విద్యాశాఖాధికారి ఎల్ చిట్టిబాబు మండలంలోని గండ్రాయి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థుల అసెస్మెంట్ పుస్తకాలను, టీచర్ హ్యాండ్ బుక్స్‌లను పరిశీలించి పలు సూచనలు చేసినారు. ఎంఐఎస్ కోఆర్డినేటర్ సుభాన్ విద్యార్థులకు స్ఫూర్తినిచే వ్యక్తుల గురించి తెలిపి మోటివేషన్ చేశారు. పాఠశాల హెచ్ఎం ఎస్ రాంబాబు తన సొంత ఖర్చుతో కొనుగోలు చేసిన స్టడీ మెటీరియల్ లలిత మోహన్, చిట్టిబాబు చేతుల మీదగా విద్యార్థులకు పంపిణీ చేశారు. పాఠశాలలో స్కౌట్స్ అండ్ గైడ్స్ యూనిట్ స్థాపన సందర్భంగా విద్యార్థులకు యూనిఫాం ప్రధానం చేశారు.

అంధకారంలో అన్నేరావుపేట

ప్రజాశక్తి – రెడ్డిగూడెం : రెడ్డిగూడెం మండల పరిధిలోని అన్నేరావుపేట గ్రామంలోని ఎస్‌సి కాలనీలో గత పది రోజులుగా విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో విద్యుత్ లేకపోవడంతో దోమల తాకిడికి చిన్న పిల్లలు, వృద్ధులు అల్లాడిపోతున్నారు. కరెంటు సరఫరా లేకపోవడంతో నిద్ర లేని రాత్రులు గడుపుతున్నామని స్థానికులు వాపోయారు. ఇదే విషయమై అధికారులకు సమాచారం ఇచ్చినప్పటికీ సమస్య పరిష్కారం కావడం లేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. దీనిపై గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగబాబు స్పందిస్తూ గ్రామంలో కొత్తగా విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేస్తున్నారని, పనులు పూర్తి కాకపోవడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశామని, ఇంకా రెండు రోజులు ఇలాగే ఉంటుందని తెలిపారు.



దసరా సంబరాలు

ప్రజాశక్తి-జగ్గయ్యపేట : మండలంలోని గండ్రాయి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శనివారం దసరా సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠ శాలలోని విద్యార్థినులతో బతుకమ్మను ఆడించారు. అనంతరం పిల్లలు ఉత్సాహంగా కోలాటం ఆడారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మాట్లాడుతూ చిన్నతనం నుండే విద్యార్థులు మన సంస్కృతి, సాంప్రదాయాల పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బారావు, దేవదానం, పద్మావతమ్మ, ముక్తేశ్వరావు, రాజ్యలక్ష్మి, పాల్గొన్నారు.



'ఆక్స్‌ఫర్డ్'లో దసరా వేడుకలు

ప్రజాశక్తి– నందిగామ : నందిగామ ది న్యూ వేవ్ ఆక్స్ఫర్డ్ స్కూల్‌లో శనివారం దసరా ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు బతకమ్మలు ఆడి ఉత్సాహంగా గడిపారు. వివిధ వేషధారణాలతో, సాంప్రదాయ పాటలతో అలరించారు. కార్యక్రమంలో స్కూల్ డైరెక్టర్ యు రామ్మోహరావు , ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యూరియా పంపిణీ

ప్రజాశక్తి-వత్సవాయి : యూరియాను సకాలంలో అందజేస్తామమని, రైతులు ఎలాంటి ఆందోళన చెందవద్దని గుమ్మడిదూరు సొసైటీ చైర్మన్ పొందూరు నాగేశ్వరావు తెలిపారు. శనివారం గుమ్మడి రోడ్ సొసైటీలో యూరియా కట్టలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు పొందూరు శ్రీనివాసరావు, తెలుగు యువత అధ్యక్షులు సామినేని సైదాశ్వర రావు, ఇంటూరు జవహర్లాల్, పాల్గొన్నారు

ఘనంగా దేవినేని రమణ జయంతి

ప్రజాశక్తి –కంచికచర్ల : మాజీ మంత్రి దేవినేని రమణ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో టిడిపి ఆధ్వర్యంలో దేవినేని రమణ చిత్ర పటానికి మార్కెట్ యార్డు చైర్మన్ కోగంటి బాబు పూల మాలలు వేసి నివాళులర్పించారు. దేవినేని రమణ నందిగామ అభివృద్ధికి చేసిన సేవలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షుడు గుత్తా రత్నం, పట్టణ అధ్యక్షుడు కిషోర్, పాల్గొన్నారు.



ఎన్‌ఆర్‌ఐ గిరిబాబుకు సత్కారం

ప్రజాశక్తి–విస్సన్నపేట : విసన్నపేట మండలం కలగర లక్ష్మీపురం గ్రామ వాస్తవ్యులు ఎన్‌ఆర్‌ఐ, టిడిపి యువ నేత వల్లభనేని గిరిబాబు తిరువూరు నియోజకవర్గంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలకు విశేష గౌరవం లభించింది. ప్రముఖ ఎన్నారై డాక్టర్ వజ్జా రామలింగయ్య నివాసంలో శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణ రాజు ఆధ్వర్యంలో గిరిబాబును శనివారం ఘనంగా సత్కరించారు. గిరిబాబు సేవలు సమాజానికి స్ఫూర్తిదాయకమని కొనియాడారు.



శ్రీనిధిలో బతుకమ్మ సంబరాలు

ప్రజాశక్తి – తిరువూరు : తిరువూరు శ్రీనిధి టెక్నో స్కూల్ ప్రాంగణంలో శనివారం దసరా సంబరాలలో భాగంగా బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పూలతో బతుకమ్మలు అలంకరించి దసరా పండుగ వైభవాన్ని ప్రతిబింబించారు. ఎ సాంస్కృతిక కార్యక్రమా లు, నాటికలు, జానపద నత్యాలు, విజయద శమి ప్రాముఖ్యతపై పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. వెంకట నారాయణ వివరించారు. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎం.కిశోర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

సిపిఎం నాయకులు బుజ్జి బాబయ్యకు నివాళి

ప్రజాశక్తి–జగ్గయ్యపేట

మండలంలోని షేర్ మహమ్మద్ పేట గ్రామంలో శుక్రవారం రాత్రి షేర్ మహమ్మద్ పేట గ్రామ సిపిఎం వ్యవస్థాపకులు మోరే బుజ్జి బాబయ్య 49వ వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం సీనియర్ నాయకులు కాకనబోయిన లింగారావు పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం మోరే బుజ్జి బాబయ్య, మోరే బక్కమ్మ, గొట్టేముక్కల సైదా రెడ్డి స్తూపాలకు సిపిఎం సీనియర్ నాయకులు కోట కష్ణ, పుట్టం పుల్లారావు, షేక్ మాబు సుభాని పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ గ్రామంలో పార్టీ బలోపేతానికి బుజ్జి బాబయ్య, సైదారెడ్డి ఎంతో కషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జగ్గయ్యపేట మండల, పట్టణ కార్యదర్శి సోమోజు నాగమణి, నాయకులు వెంకటేశ్వర్లు, షేక్ గౌసమియా, కె వెంకటేశ్వరరావు, షేక్ బడేమియా, షేక్ మీరా సాహెబ్, కోట రవికుమార్, కె సుబ్బారావు పాల్గొన్నారు.

ప్రయాణీకురాలి నుండి పర్సు చోరీ

ప్రజాశక్తి – తిరువూరు

తిరువూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ప్రయాణీకురాలికి చెందిన రూ.90 వేలు నగదు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు. తెలంగాణా రాష్ట్రం భద్రాచలానికి చెందిన యడవల్లి మరియమ్మ విజయవాడ వెళ్లేందుకు తిరువూరులో బస్టాండ్‌కు వచ్చింది. చేతిలో ఉన్న సంచిని కుర్చీలో పెట్టి ట్యాలెంట్‌కు వెళ్లి వచ్చి సంచి తీసుకుని విజ యవాడ వెళ్ళేందుకు బస్సు ఎక్కింది. సంచీలో ఉన్న పర్సుతోపాటు దానిలో ఉన్న రూ. 90 వేలు నగదు, రూ.50 వేలు విలువైన చెక్కును దుండుగులు దొంగిలించారు. ఆర్టీసీ సిబ్బంది సమాచారం ఇవ్వడంతో పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాలలోని ఆచార్య ఎన్.జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలోని కృషి విజ్ఞాన కేంద్రంను విశ్వవిద్యాలయ విస్తరణ సంచాలకులు డా. శివనారాయణ, సహ పరిశోధనా సంచాలకులు డా. దుర్గా ప్రసాద్ శనివారం సందర్శించారు. ఈ కార్యక్ర మంలో భాగంగా కృషి విజ్ఞాన కేంద్రం ఘంటసాలలో బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థినులకు గ్రామీణ అవగాహన కృషి అనుభవ కార్యక్రమం, ప్రణాళిక విధానాలను, ఆచరించాల్సిన మెళకువలను వివరంగా తెలిపారు. కృషి విజ్ఞాన కేంద్రంలో ప్రస్తుతం ఒక ఎకరం సేంద్రీయ వ్యవసాయ విధానంలో వరి సాగుచేస్తున్న పొలాన్ని సందర్శించారు. ఈ పొలం జాతీయ సేంద్రీయ ఉత్పత్తి కార్యక్రమంలో భాగంగా నమోదు చేయబడిందని సుధారాణి అధికారులకు వివరించారు. వినూత్నంగా కేవికేలో సేంద్రీయ విధానాన్ని మొదలు పెట్టినందుకు సమన్వయ కర్త సుధా రాణిని, సిబ్బందిని అభినందించారు. వ్యవసాయ కళాశాల విద్యార్థినులకు, గృహ విజ్ఞాన కళాశాల విద్యార్థినులకు తగు సూచనలు సలహాలను అందించారు. కేవికేలోని ప్రదర్శనా యూనిట్లను మెరుగు పరిచి రైతులకు మరింత చేరువలో సేవలను అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవికే శాస్త్రవేత్తలు, సిబ్బంది పాల్గొన్నారు.



సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎన్ఎస్ఎస్ విద్యార్థులు

ఎన్ఎస్ఎస్ విద్యార్థుల సేవా కార్యక్రమాలు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్ : కృష్ణా ఉపకులపతి ఆచార్య కె రాంజీ ఆదేశాలు మేరకు స్వర్ణాంధ్రా స్వచ్ఛాంధ్రా కార్యక్రమంలో భాగంగా శనివారం మచిలీపట్నం రూరల్ మండలంలోని పలు గ్రామాల్లో వర్సిటీ విద్యార్థులు పలు కార్యక్రమాలు నిర్వహించారు. తొలిదశలో ఎంపిక చేసిన తొమ్మిది గ్రామాల్లో తొమ్మిది ఎన్ ఎస్ ఎస్ యూనిట్లు ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించారు. కోన, పల్లె తుమ్మల పాలెం, పాతేరు, పోలటితిప్ప, రుద్రవరం, గుండు పాలెం, సీతారామ పురం గ్రామాల తో పాటు శారదానగర్ ప్రాంతములో ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పలు రకాల కార్యక్రమాలు నిర్వహించారు. సామాజిక మాధ్యమాల ద్వారా ఆర్థిక లావాదేవీలు నిర్వహణ, పచ్చదనం - పరిశుభ్రత, మొక్కలు పెంపకం, విద్య అవశ్యకత తెలియజేశారు. ఎన్ ఎస్ ఎస్ విభాగం సమన్వయకర్త డాక్టర్ ఎం శ్రావణి, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ విజయ కుమారి, ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారులు డా.రవి, డా. కవిత, డా.శాంతి కపా, పాల్గొన్నారు.

కౌలు రైతులకు అన్నదాత సుఖీభవ అమలు చేయాలి

ప్రజాశక్తి-కంకిపాడు : కౌలు రైతుల చట్టం మార్చాలని, వాస్తవ సాగుదారులైన కౌలు రైతులందరికీ అన్నదాత సుఖీభవ పథకం వర్తింపజేసి 20,000 రూపాయలు ఇవ్వాలని ఏ పీ కౌలు రైతుల సంఘం కష్ణా జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు డిమాండ్ చేశారు. కౌలు రైతుల సంఘం కంకిపాడు మండల కమిటీ సమావేశం ఎంఎన్‌బి భవనంలో శనివారం జరిగింది. దీనికి ముఖ్యఅతిథిగా హాజరైన రంగారావు మాట్లాడుతూ వ్యవసాయంలో కౌలు రైతులే 80 శాతం మంది ఉన్నారని, గత ప్రభుత్వం తీసుకువచ్చిన చట్టంలో కౌలు కార్డుకు యజమాని సంతకం నిబంధన పెట్టడం వలన, కౌలు రైతులకు కార్డులు రావడం ఎండమావిలా మారిందన్నారు. ఆ చట్టానికి వ్యతిరేకంగా కౌలు రైతులు ఆనాడు అనేక ఉద్యమాలు నిర్వహించారని, వాటన్నింటికీ మద్దతు తెలియజేసిన కూటమి నాయకులు, అధికారంలోకి వచ్చిన వెంటనే ఆ చట్టం రద్దు చేస్తామని, యజమాని సంతకం నిబంధన తొలగించి, కౌలు రైతులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి నేటికీ


చలో విజయవాడ కరపత్రం ఆవిష్కరిస్తున్న దృశ్యం

మార్చలేదన్నారు. ఈ చట్టం మార్చి కౌలు రైతులందరికీ న్యాయం చేయాలని దీని కోసం ఈనెల 22వ తేదీన చలో విజయవాడ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, కౌలు రైతులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు జె రవి, వి మరియదాసు, నాయకులు వి జాన్ మోజెస్,వి శివశంకర్, ఎం చంటిబాబు,వి రమేష్ తదితరులు పాల్గొన్నారు.ు

రేపు నవరాత్రులు ప్రారంభం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : శ్రీ కొండలమ్మ అమ్మవారి సన్నిధిలో ఈ నెల 22వ తేదీ నుంచి అత్యంత వైభవంగా నిర్వహించే దసరా నవరాత్రులను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము చేతుల మీదుగా సోమవారం ప్రారంభించనున్నట్లు ఆలయ ఈఓ ఆకుల కొండలరావు, చైర్మన్ ఈడె వెంకట విష్ణు మోహన్‌రావు(మోహన్) తెలిపారు. శనివారం ఎమ్మెల్యే రాముతో పాటు డీఎస్పీ ధీరజ్ విశాల్‌ను కలిసి దుశ్శాలువాలతో సన్మానించి నవరాత్రులకు ఆహ్వానించారు. తొలుత ఎమ్మెల్యే రాముచే కలశ స్థాపన వేద పండితులు చేయించనున్నారని



చెప్పారు. తొలుత అమ్మవారికి ఎమ్మెల్యే పట్టు వస్త్రాలను సమర్పించనున్నారని పేర్కొన్నారు.

విజేతలకు బహుతులు అందజేత

ప్రజాశక్తి చల్లపల్లి : అంతర్జాతీయ సహకార సంస్థ- 2025 పురస్కరించుకొని వికసిత భారత్ నిర్మాణంలో సహకార సంఘాల పాత్ర అనే అంశంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార సంఘ యూనియన్ విజయవాడ, సహకార శాఖ కష్ణాజిల్లా సంఘం యూనియన్ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మంగళాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం విద్యార్థిని విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు సొసైటీ వద్ద బహుమతులను అందజేశారు. సొసైటీ చైర్ పర్సన్ పరుచూరి వెంకటేశ్వరరావు, అవనిగడ్డ సబ్ డివిజనల్ కో-ఆపరేటివ్ అధికారి డి. నాగమల్లేశ్వరరావులు విజేతలు పి.ధాత్రి శ్రీ ఎం గీతిక,ఎం. నందినిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ సీఈఓ చంద్ర రవికుమార్, సొసైటీ పర్సన్లు పాల్గొన్నారు

విద్యార్థులు క్రీడల్లోనూ ప్రావీణ్యం సాధించాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : విద్యార్థులు చదువుతోపాటు ఆటల్లో కూడా ప్రావీణ్యత సాధించాలని పమిడిముక్కల పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎలమంచిలి దుర్గాభవాని అన్నారు. శనివారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ కృష్ణాజిల్లా తరపున ఆర్చరీ జట్టుకు ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను దుర్గ భవాని అభినందించారు. రాష్ట్రస్థాయి కూడా ఎంపిక కావాలని ఆమె ఈ సందర్భంగా కోరారు.వీరికి శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయులు నారాయణను అభినందించారు. మీరు వచ్చే నెల 7,8, 9 తేదీల్లో పాడేరు లో జరిగే పోటీల్లో పాల్గొంటారు. పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ తలసీల కృష్ణకుమారి వీరిని అభినందించారు



సేవా మహోత్సవం వాల్‌పోస్టర్ విడుదల

ప్రజాశక్తి-అవనిగడ్డ : ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మండలి వెంకటకృష్ణారావు శత జయంతి వేడుకల 50వ రోజు సందర్భంగా నాగాయలంకలో చేపట్టిన సేవా మహోత్సవం విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ



పోస్టర్ ఆవిష్కరిస్తున్న ఎంఎల్ఎ బుద్ధప్రసాదు

ప్రసాద్ పిలుపునిచ్చారు. శనివారం అవనిగడ్డలోని తమ కార్యాలయంలో ఇందుకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. శత జయంతి కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం నాగాయలంక కన్యకా పరమేశ్వరి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని నాగాయలంక పరిసర గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులతో పాటు దుప్పట్ల పంపిణీ కార్యక్రమం, మొక్కలు నాటే కార్యక్రమం ఏర్పాటు చేసిన నిర్వాహకులను బుద్ధ ప్రసాద్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీ రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ చిలకలపూడి పాపారావు, తెలుగు మహిళా జిల్లా అధ్యక్షురాలు తలశి ల స్వర్ణలత, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు మెండు లక్ష్మణరావు, సర్పంచ్ ఉదయభాస్కర్, రెడ్ క్రాస్ సబ్ బ్రాంచ్ చైర్మన్ ఉగాది శివ విష్ణువర్ధన్, జనసేన పార్టీ సెంట్రల్ ఆంధ్ర సభ్యులు బండ్రెడ్డి మల్లికార్జునరావు పాల్గొన్నారు

బీచ్‌లో ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరివేత

ప్రజాశక్తి-కోడూరు : తీర ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచటం వల్ల సముద్రంలోని జల రాశులకు మేలు చేసిన వారు అవుతామని పాలకాయి తప్ప మెరైన్ సీఐ సురేష్ రెడ్డి అన్నారు. శనివారం అంతర్జాతీయ తీరప్రాంత పరిశుభ్రత దినోత్సవ సందర్భంగా పాలకాయతిప్ప బీచ్ వద్ద కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ స్టేషన్ సిబ్బంది, అటవి శాఖ సిబ్బంది, అవనిగడ్డ విజ్ఞాన్ విహార్ పాఠశాల విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థాలు ఏరి పరిశుభ్ర పరిచారు. ఈకార్యక్రమంలో మెరైన్ ఎస్ఐ ఉజ్వల్, పూర్ణ మాధురి విద్యార్థులు పాల్గొన్నారు.



పారిశుధ్య కార్మికులకు సన్మానం

ప్రజాశక్తి-గన్నవరం : అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమల్లో ప్రభుత్వ అధికారుల అలసత్వాన్ని సహించేది లేదని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు హెచ్చరించారు. శనివారం ఉదయం విజయవాడ రూరల్ మండలం నిడమానూరు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన కార్యక్రమంలో పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, గ్రీన్ అంబాసిడర్లు ఇతర సిబ్బందిని సన్మానించి వారికి ఇన్సూరెన్స్ సర్టిఫికెట్లను, దాతల సమకూర్చిన దుస్తులు, నిత్యావసర సరుకులను ఎమ్మెల్యే యార్లగడ్డ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో యార్లగడ్డ మాట్లాడుతూ గన్నవరం నియోజకవర్గంలో ప్రభుత్వంతో చర్చించి పలు కార్పొరేట్ సంస్థల ఏర్పాటుకు అనుమతులు తీసుకు వస్తే పలు కారణాలవల్ల అవి ఆగిపోవడం బాధాక రమన్నారు. ఎంపీ చైర్మన్ గూడవల్లి నరసయ్య, మాజీ చైర్మన్ కోటగిరి వరప్రసాద్, టిడిపి నాయకులు గూడపాటి తులసి మోహన్, కొలుసు రవీంద్ర, బొప్పన హరికృష్ణ పాల్గొన్నారు.

భూసమస్యలు పరిష్కరించాలి : ఎంఎల్ఎ

ప్రజాశక్తి - గుడివాడ : గుడివాడ నియోజకవర్గంలో దశాబ్దాలుగా సమస్యాత్మకంగా అనాధీనం, సొసైటీలు, కండిషన్ పట్టాల భూ సమస్యలను పరిష్కరించడంపై రెవెన్యూ అధికారులు దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము అన్నారు. శనివారం స్థానిక ఏలూరురోడ్డులోని టిడిపి కార్యాలయం ప్రజా వేదికలో ఎమ్మెల్యే రాము .గుడివాడ, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల తాశీల్దార్లతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందివాడ మండలంలోని ఇలపర్రు, తమిరిశ, పోలుకొండ, రుద్రపాక గ్రామాల్లో భూ సమస్యలను గుర్తించినట్లు తెలిపారు. ఆ గ్రామాల్లో అనాధీనం, సొసైటీ భూములు 19 వందల ఎకరాల వరకు సమస్యాత్మకంగా ఉన్నట్లు తెలిపారు. కలెక్టర్ ఆదేశాలతో రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో భూ సర్వేలు పూర్తిచేసి సమగ్ర నివేదికలను అందించాలన్నారు. ఈ సమావేశంలో నందివాడ, గుడివాడ, గుడ్లవల్లేరు మండల తాశీల్దార్లు గురుమూర్తి, కిరణ్, లోకరాజు, పాల్గొన్నారు.

ఉచిత నేత్ర శిబిరం

ప్రజాశక్తి-చల్లపల్లి : జోన్ చైర్ పర్సన్ మోపిదేవి వెంకటేశ్వరరావు సౌజన్యంతో లయన్స్ క్లబ్ అఫ్ చల్లపల్లి వి. అర్. కె. నగర్ ఆధ్వర్యంలో శనివారం కోమల నగర్ లోని లయన్ నర్రా రమాదేవి సాయిబాబు లయన్స్ సర్వీస్ సొసైటీ భవనంలో శనివారం ఉచిత కంటి శుక్ల పరీక్షా శిభిరం జరిగింది. ఈ శిబిరంలో 26 మందికి పరీక్షలు జరిపి 10మందిని ఆపరేషన్ నకు ఎంపిక చేసారు.ఈ శిబిరాన్ని క్లబ్ అధ్యక్షులు లయన్ ముమ్మనేని నాని,లయన్ నాయకులు రాయపాటి రాధాకష్ణ, ఉప్పల సాంబశివ రావు, అంబటి బసవ శంకర రావు, వేమూరి మురళి కష్ణ. కంఠంనేని సుధాకర రావు,ముమ్మారెడ్డి వెంకటకష్ణారావు పర్యవేక్షించారు.

ఎయిడ్స్‌పై అవగాహన

ప్రజాశక్తి - గుడివాడ : ప్రజలందరూ హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని అంకిత సంస్థ ప్రాజెక్టు మేనేజర్ టి అరుణ్ కుమార్ సూచించారు. శనివారం స్థానిక అంకిత స్వచ్ఛంద సంస్థ కార్యాలయం వద్ద ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థవారు ఏర్పాటు చేసిన ఎయిడ్స్‌పై అవగాహన ప్రచార రథాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుఖ వ్యాధులపై ఉన్న సందేహాలను నివృత్తి చేసుకోవడానికి చిత్ర ప్రదర్శన ద్వారా అవగాహన కల్పిస్తున్నట్లు చెప్పారు. ఐసిటిసి కౌన్సిలర్ పి కిశోర్, ఎస్‌టిఐ కౌన్సిలర్ కె ఐజక్, సంస్థ పిడి జి బేబి సరోజిని, అంకిత కార్యకర్తలు కె లక్ష్మీ సరోజిని పాల్గొన్నారు.

పుష్పరాగంకు ఘన నివాళి


ప్రజాశక్తి-గన్నవరం : కార్మిక నాయకుడు ఉప్పులేటి ప్రసాదరావు సతీమణి ఉప్పులేటి పుష్పరాగం 8వ వర్ధంతిని బండారుగూడెం గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. వారి కుమారులు ఉప్పులేటి నేతాజీ, డాక్టర్ ఉప్పులేటి తారక ప్రసాద్, డాక్టర్ దేవీప్రసాద్, కుమార్తె ఝాన్సీలు పుష్కరాగం విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా 50 మంది వృద్ధులకు స్టీల్ పాత్రలు, పండ్లు పంపిణీ చేశారు.





సాంస్కృతికోత్సవాల్లో కెబిఎన్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : పిబి సిద్ధార్థ కళాశాల, మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రం సంయుక్త ఆధ్వర్యంలో 18, 19 తేదీల్లో నిర్వహించిన దసరా సాంస్కృతికోత్సవాల్లో తమ కళాశాల విద్యార్థులు చక్కటి ప్రతిభ కనబరిచి అనేక బహుమతులు గెలుచుకున్నారని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి చెప్పారు. శనివారం కళాశాలలో నిర్వహించిన అభినందన సభలో ఆమె మాట్లాడుతూ రీల్స్ విభాగంలో ప్రథమ, క్లాసిక్ డాన్స్‌లో ద్వితీయ, ఫోక్ డ్యాన్స్‌లో తృతీయ, ఫ్లాష్ మాబ్‌లో ద్వితీయ, వెస్ట్రన్ డ్యాన్స్‌లో ద్వితీయ, కోలాటంలో తృతీయ బహుమతులు గెలుపొందారని తెలిపారు. సెక్రటరీ డాక్టర్ టి.శ్రీనివాసు మాట్లాడుతూ కళాశాల డ్రమటిక్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థులకు వివిధ కళారూపాల్లో ఉచితంగా శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. డ్రమిటక్ అసోసియేషన్ కన్వీనర్ డాక్టర్ కె.రామకష్ణ, మెంబర్ పి.స్వప్నలను అభినందించారు.



రక్త దానానికి యువత ముందుకు రావాలి

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : రక్త దానం చేయడానికి యువత ముందుకు రావాలని ఎపి మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ దగ్గుపాటి శ్రీహరిరావు అన్నారు. గాంధీనగర్‌లోని శారద కళాశాలలో శనివారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా శారద కళాశాల విద్యార్థులు 49 మంది రక్త దానం చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీహరిరావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ రక్త దానం వలన ఇంకొకరి ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రక్త దానం పట్ల యువతకు అవగాహన కల్పించాల్సిన అవసరముందని పేర్కొన్నారు. శారద ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి రామనారాయణ మాట్లాడుతూ శారద కళాశాల విద్యార్థులకు విద్యనందించడంతోపాటు సామాజిక సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఐఎంఎ అధ్యక్షులు డాక్టర్ హనుమయ్య, ఉపాధ్యక్షులు కె.సత్య ప్రసాద్, శారద డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.ఎస్.శర్మ, పాల్గొన్నారు.

విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళనకరం

ప్రజాశక్తి - విజయవాడ : సాధారణ ఆత్మహత్యల కంటే పరీక్షల్లో ఫెయిలైన కారణంగా జరిగిన విద్యార్థుల ఆత్మహత్యలు అధికంగా ఉన్నాయని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ తెలుగు ఆచార్యులు పిల్లి వాసు అన్నారు. 'నేటి విద్యా విధానం – విద్యార్థుల ఆత్మహత్యలు' అన్న అంశంపై ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంస్థ (పిడిఎస్ఒ) ఆధ్వర్యంలో విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో శనివారం సదస్సు జరిగింది. పిడిఎస్ఒ రాష్ట్ర కోశాధికారి ఎల్.భాను అధ్యక్షతన జరిగిన ఈ సదస్సులో వాసు మాట్లాడుతూ ఆనందంగా నవ్వుతూ, తుళ్ళుతూ, స్వేచ్ఛగా, ఇష్టంగా చదువు నేర్చుకుని, సమాజానికి, దేశానికి సరికొత్త ఆవిష్కరణలు అందించాల్సిన విద్యార్థులు.... మార్కులు, ర్యాంకుల కోసం జరుగుతున్న పోటీలో నిలబడలేక, అవమానాలను తట్టుకోలేక, బయటకు చెప్పుకోలేక ప్రాణాలు తీసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ఓ రాష్ట్ర అధ్యక్షులు ఎన్ భాస్కర్, ఏపిటిఎఫ్ రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షులు నేతాజీ, పిడిఎస్ఒ రాష్ట్ర నాయకులు ఎస్.మోహన్ పాల్గొన్నారు.

అతిసార ముప్పు... ఏదీ కనువిప్పు?

సీజనల్ వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వాలు చెబుతున్న మాటలు నీటి మూటలుగా మారుతున్నాయి. వీటి నియంత్రణకు అవసరమైన నిధులు కేటాయించకపోవడం సమస్యగా మారుతోంది. పాలకుల నిర్లక్ష్యం కారణంగా సీజనల్ వ్యాధులు ప్రభలడం సర్వసాధారణంగా మారిపోయింది. ఎన్‌టిఆర్ జిల్లా విజయవాడ నగర పాలక సంస్థ పరిధిలోని మొగల్రాజపురం, జగ్గయ్యపేట మున్సిపాల్టీతోపాటు ఆ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పలువురు గత ఏడాది డయేరియా భారినపడ్డారు. వ్యాధి తీవ్రతకు పలువురు మృతి చెందారు. ఈ సీజన్‌లోనూ ముందస్తు చర్యలు తీసుకోలేదు. ఫలితంగా విజయవాడ 57వ డివిజన్ సింగ్‌నగర్ న్యూ ఆర్‌ఆర్‌పేటలో వందలాది మంది డయేరియా భారినపడ్డారు. నలుగురు మృత్యువాత పడటం ప్రభుత్వ నిర్లక్ష్యానికి ఉదాహరణగా నిలుస్తోంది. తొమ్మిదో తేదీన వెలుగు చూసినా ఇప్పటి వరకు దీనికి గల కారణాన్ని ప్రభుత్వ బహిర్గతం చేయలేదు. కృష్ణా జిల్లాలోనూ ఎనిమిది నెలల కాలంలో 719 మంది డయేరియా భారినపడ్డారు. ఈ నెల తాగునీరు కలుషితమవ్వకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం ప్రభుత్వాల కనీస బాధ్యత. పట్టణాలు, పల్లెల్లో డ్రయిన్‌ల పక్కన ఏర్పాటు చేసిన పైప్‌లైన్‌ల లీకేజీలకు సకాలంలో మరమ్మత్తులు చేయకపోవడం, కాలతీతమైన పైప్‌లైన్లను మార్చకపోవడం సమస్యగా మారుతోంది. స్థానిక సంస్థల వద్ద అవసరమైన నిధులు ఉండటం లేదు. ప్రభుత్వాలు నిధులు విడుదల చేయడం లేదు. గత ఏడాది బుడమేరు వరద ముంపు భారిన పడి విజయవాడలోని పలు ప్రాంతాల్లో డ్రయినేజీ, తాగునీటి పైప్‌లైన్ వ్యవస్థలు దెబ్బతిన్నాయి. వీటి మరమ్మత్తులకు ప్రణాళికలు రూపొందించినా ప్రభుత్వం

7 వీక్షణం

నిధులు విడుదల చేయలేదు. ఈ నేపథ్యంలోనే తాగునీరు కలుషితమవ్వడంతోనే సింగ్‌నగర్ న్యూ ఆర్‌ఆర్ పేట ప్రాంతంలో డయేరియా ప్రభలిందనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. డయేరియా వ్యాధి ప్రభలిన ప్రాంతంలో పర్యటించిన పాలకులు ఇప్పటికి దీని నియంత్రణకు అవసరమైన నిధులు విడుదలపై స్పష్టత ఇవ్వకపోవడం ఆందోళన కలిగిస్తోంది.

ప్రతి ఏటా ఏదో ప్రాంతంలో విజృంభించి పలువురి ప్రాణాలు తీస్తున్న డయేరియా వ్యాధిపై ప్రజలు ఒకింత అవగాహన కలిగి ఉండటం అవసరం. కలుషితమైన నీరు, ఆహారం తీసుకున్నవారు డయేరియా భారినపడే అవకాశాలున్నాయి. విరేచనాలు నీళ్లగా, పలచగా అవుతుంటే డయేరియా (అతిసార వ్యాధి) అంటారు. వైద్య పరిభాషలో దీనిని గ్యాస్ట్రో ఎంటరైటీస్‌గా పిలుస్తారు. నీళ్ల విరేచనాలు నూటికి 70 శాతం వైరస్ క్రిముల వల్ల వస్తాయి. కలుషిత నీటిని తాగడం ద్వారా వివిధ రకాల బ్యాక్టీరియా, వైరస్‌లు శరీరంలోకి ప్రవేశిస్తాయి. దీని కారణంగా జీర్ణ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుంది. కడుపులో మెలిపెట్టినట్లు నొప్పి ఉంటుంది. నీరసం వికారం వాంతులు, శరీరంలో లవణాలు పోయి పిక్కలు నొప్పులు వస్తాయి. శరీరం నుంచి తాగునీరు అధిక మొత్తంలో బయటకు వెళ్లిపోతే డీహైడ్రేషన్‌కు గురై వ్యాధిగ్రస్తులు ప్రమాదకర పరిస్థితికి చేరుకుంటారు. వ్యాధి భారిన పడినవారు ప్రమాదకర స్థితికి చేరకముందే వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే అర్హత ఉన్న వైద్యుడి పర్యవేక్షణలో చికిత్స తీసుకోవాలి. దీని వల్ల పిల్లలు, వృద్ధుల్లో ఎక్కువ ప్రమాదం. డయేరియా రాకుండా కాచి చల్లార్చిన నీరు తాగడం, మలమూత్ర విసర్జన తర్వాత భోజనం చేసే ముందు తప్పనిసరిగా సబ్బుతో చేతులు శుభ్రం చేసుకోవాలి. ఇంటి చుట్టుపక్కల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు వ్యక్తిగత శుభ్రతపాటించడం ద్వారా డయేరియాను వ్యాధి నియంత్రించ వచ్చు.

డిఎస్ఆర్‌వి ప్రసాద్

సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలి

ప్రజాశక్తి-విజయవాడ

భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పథకాలను పునరుద్ధరించాలని, జిఒ 1214ను రద్దు చేయాలని సిఐటియు అధ్యక్షులు కె. దుర్గారావు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సెంట్రల్ సిటీ కార్యదర్శి యం.బాబురావు డిమాండ్ చేశారు. ఎన్.టి.ఆర్.జిల్లా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) సెంట్రల్ సిటీ కమిటీ ఆధ్వర్యంలో 60వ డివిజన్‌లోని వాంబే కాలనీలో నిర్మాణ రంగంలో పనిచేసే కార్మికులతో విస్తృత స్థాయి సమావేశం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలును కూటమి ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం 13 మందితో నూతన కమిటీ



ఏర్పాటైంది. నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా జె.కళ్యాణ్, న్యూ శెట్టి మహేష్, గౌరవ అధ్యక్షులుగా ఎం.రాము, ఉపాధ్యక్షులుగా రాజేంద్ర, షేక్ నాగూర్, సహాయ కార్యదర్శులుగా శీను, వెంకట్రావు, కోశాధికారిగా కె.గోపి, కమిటీ సభ్యులుగా చందు, కె. మురళి, ఆర్.శ్యాము, ఎల్.మల్లీ, ఎస్.కె మస్తాన్‌లను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

పని గంటల పెంపును ఉపసంహరించుకోవాలి

ప్రజాశక్తి-విజయవాడ : 8 గంటల పనిని 12 గంటలకు పెంచడం దారుణమని షాప్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) విజయవాడ నగర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.వెంకటేశ్వరరావు, వై.సుబ్బారావు శనివారం ఓ ప్రకటనలో డిమాండ్ చేశారు. కార్మికలను ఆధునిక బానిసలుగా మార్చేందుకు కేంద్ర ప్రభుత్వ బాటలోనే రాష్ట్ర ప్రభుత్వం కూడా కార్మిక చట్టాల్లో మార్పులు చేసిందని విమర్శించారు. కార్మిక చట్టాలలో చేసిన మార్పులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేకపోతే కార్మికవర్గం పోరాటాలకు సిద్ధమవుతుందని హెచ్చరించారు.

అలరించిన గాత్ర కచేరీలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : శ్రీ సుబ్రహ్మణ్య మహతి సంగీత సమితి నెలవారీ కార్యక్రమంలో భాగంగా శనివారం దుర్గాపురం వద్దగల సమితి కార్యాలయంలోని వేదికపై వేణు గాన, గాత్ర సంగీత కచేరీలు శ్రవణపేయంగా జరిగాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో పాశ్చాత్య ప్రభావం మన సమాజంపై పడుతున్న తరుణంలో శాస్త్రీయ సంగీత పోటీలు నిర్వహిస్తూ, శాస్త్రీయ సంగీత పరిరక్షణకు ఆవిర్భావమైన సమితి ఆధ్వర్యంలో చారుగుండ్ల శ్రావణి వేణుగాన కచేరి, జొన్నలగడ్డ సాయి శ్రావణిల గాత్ర సంగీత కచేరి వారి కషికి దర్పణంగా నిలుస్తూ శ్రవణానందకరంగా అభినందనలందుకుంటూ జరిగాయి. రెండు కార్యక్రమాలకి వయోలిన్‌తో కనేపల్లి సాయి శ్రీకర్, మృదంగంతో కె కె ఆదినారాయణశర్మలు అనుకూల సహకారమందించి వారి కృషిని చాటుకున్నారు. సమితి కార్యదర్శి సివి రావు పర్యవేక్షణ, నిర్వహణ ఉపాధ్యక్షురాలు చిట్టా రామలక్ష్మిలు చేశారు. ప్రముఖ గాత్ర సంగీత విద్వాంసుడు మోదుమూడి సుధాకర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి కళాకారులను అభినందించారు.



శరవేగంగా దసరా ఏర్పాట్లు

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర

ప్రజాశక్తి - విజయవాడ సిటీ : దసరా సరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లలో ఎటువంటి లోపం ఉండరాదని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. శనివారం ఉదయం తన పర్యటనలో భాగంగా కృష్ణవేణి ఘాట్, భవాని ఘాట్, పున్నమి ఘాట్, కెనాల్ రోడ్, వినాయకుని గుడి, వన్ టౌన్ ప్రాంతాలు పర్యటించి దసరా శరన్నవరాత్రుల వేడుకల ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. తాగునీటి సౌకర్యం, క్యూలైన్ల వద్ద సౌకర్యాలు, పారిశుధ్య నిర్వహణ, ఉచిత చెప్పుల స్టాండ్, మరుగుదొడ్ల పాయింట్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కన్వేయర్ బెల్ట్ పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్లు డాక్టర్ అన్నపూర్ణ, డాక్టర్ గోపాలకష్ణ నాయక్, పాల్గొన్నారు.



కంచికచర్లలో భారీ వర్షం

ప్రజాశక్తి-కంచికచర్ల : కంచికచర్ల మండలంలోని పలు గ్రామాల్లో లో శనివారం రాత్ర భారీ వర్షం కురిసింది. సాయంత్రం 6 నుండి రాత్రి 9 గంటల వరకు పలు దఫాలుగా ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఈ వర్షానికి కంచికచర్లలో కాలువలు పొంగి రోడ్డుపై ప్రవహించింది. బస్టాండ్ ఆవరణలోకి భారీగా వర్షపు నీరు చేరింది. స్థానిక బంకు సెంటర్‌లో డ్రైన్ పొంగి రోడ్డుపై ప్రవాహించింది. దీంతో వాహనాల రాకపోకలకు ఇబ్బంది కలింది. ఈదురు గాలులతో వర్షం కురవడం వల్ల అధికారులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. దీంతో గ్రామంలో కారు చీకట్లు కమ్ముకున్నాయి..